

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 136 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 13, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# మీ నిజాయితీకి మా సలాం !



## ప్రభుత్వ స్క్రిప్ట్ చదివారు కేసును క్లోజ్ చేశారు

కోట్లాదిమంది మనోభావాలను దెబ్బతీసిన ప్రభుత్వం

విచారణ ఆధారాలను ప్రభుత్వ అధికార వెబ్సైట్లో పొందుపరచండి

నిజాయితీగా విచారించినప్పుడు కేసు ఆధారాలను దాయడమెందుకు

70 స్పీడ్ వేగంతో వాహనం నడిపితే అలాగేనా పడిచనిపోయేది

ప్రభుత్వ ముందస్తు ప్రణాళికను ముగింపులో బలపరిచారు

మొత్తం మీద మంత్రి లోకేష్ ట్వీట్‌ను నిజం చేసిన విచారణ అధికారులు

విచారణ బృందాలు "సిట్" అధికారుల విచారణ ఆధారాలు గాల్లో కలిసాయా

రక్తం అంటి ఉన్న కర్రలు ఎక్కడ

ఫోన్ ఆధారాలు ఏమయ్యాయి ఉన్నట్టా ....లేనట్టా...

ఉంగరాలను దొంగిలించింది ఎవరు సీసీ ఫుటేజ్ లో కనిపించడం లేదా

పక్కా ప్లానును..... పకడ్బందీగా అమలుపరిచారు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అబద్ధాలు నిజాల మధ్య పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆత్మగౌరాన్ని చంపేసే విధంగా అంతిమ విచారణ తీర్పును విచారణ అధికారులచే నిర్ధారించబడడం క్రైస్తవ సమాజాన్ని అవమానించినట్లుగా ఉందని డాక్టర్ బరిగెల శివ తీవ్రమైన మనోవేదన వ్యక్తపరిచారు.పోస్టుమార్టం సీసీటీవీ ఫుటేజ్ పోలీస్ అధికారులు ఎందుకు బయట పెట్టడం లేదంటూ అడిగారు. నిజాయితీగా విచారణ కొనసాగించామని పోలీసు అధికారులు బలంగా విశ్వసించినప్పుడు విచారణకు సంబంధించిన కేసు ఆధారాలను ప్రభుత్వ అధికారిక పోలీస్ శాఖ వెబ్సైట్లో పొందుపరచాలని డిమాండ్ చేశారు. గతంలో సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టిన వీడియోలకు కేసు విచారణకు సంబంధం లేదని స్పష్టంగా వెల్లడించిన ఇదే పోలీసు ఉన్నతాధికారులు నేడు అంతిమ విచారణ వివరాలను నిర్ధారించి వెల్లడించడంలో అవే వీడియోస్ ను పదేపదే చూపించడం పట్ల దాగి ఉన్న ఆంతర్యం ఏందని ప్రశ్నించారు. ఉన్నతస్థాయి పోలీస్ అధికారులు ప్రభుత్వాన్ని మెప్పించడం కోసం కేసును తప్పుడు మార్గంలో విచారించినట్లుగా భాహ్యసమాజం బలంగా విశ్వసిస్తుందన్నారు. ఏ టీవీలలో ఏ సోషల్ మీడియాలలో ఏ యూట్యూబ్ లలో చూసిన పోలీస్ అధికారుల పత్రిక సమావేశ వివరాల క్రింద కామెంట్స్ ఎంత శాతం కేసును హత్యగా బలంగా నమ్మి బలపరుస్తున్నారో చూడగలమన్నారు. జై భీమ్ సంస్థ నిర్వహించిన 100శాతం హత్య కేసుకు సంబంధించిన టీవీ డిబేట్లో 93శాతం హత్యగా ప్రజలు విశ్వసించి ఓటింగ్ చేశారన్నారు. క్రైమ్ సీన్ కు సంబంధించిన ఫోను ,మాస్క్, అద్దాలు, హెల్మెట్, (జావా) వజ్రం, ప్లాటినం ఉంగరాలు, రక్తం మరకలతో ఉన్న కర్రలు,బుల్లెట్ పై చిల్లబడిన రక్తం, తల పైన బలమైన గాయాలు,ముఖంపై బలమైన గాయాలు,చాతిపై కాలుతో తన్నిన గుర్తులు ,తొడపై కాళీ ఉన్న గాయము ,శరీరంలోని బలమైన గాయాలు , ఎస్సీ అన్నిటిని పోలీసు అధికారులు నిర్ధారించిన పోస్టుమార్టం రిపోర్ట్ లో మౌఖిక విచారణ రిపోర్టులో చూపించారా.... మర్చిపోయారా.... అనేది పోలీస్ అధికారులు స్పష్టం చేయలేకపోయారన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆగిన స్థలంలో చుట్టుపక్కల ఉన్న వాహనాలు ఎక్కడిదని తెలుగు

- మిగతా 2లో..





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# తనిఖీల్లో హాష్ ఆయిల్ పట్టివేత

హైదరాబాద్,ఏప్రిల్12(జై భీమ్ న్యూస్):
నగరంలో రాచకొండ పోలీసులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భారీగా హాష్ అయిల్‌ను పట్టుకున్నారు. హాష్ అయిల్‌ను తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు- భువనగిరి రూరల్ పోలీసులు తెలిపారు. ఇద్దరి వ్యక్తుల దగ్గరి నుంచి హాష్ అయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సా నుంచి హైదరాబాద్‌కు హాష్ అయిల్‌ను వాహనంలో తరలిస్తున్న సమయంలో పట్టుకున్నారు. దీనివిలువ రూ. 80 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

# వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో నష్టం

పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు

రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

2



# నల్లగొండ పట్టణంలో వ్యక్తి దారుణ హత్య

నల్లగొండ,ఏప్రిల్12(జై భీమ్ న్యూస్): నల్లగొండ జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి దారుణ హత్య జరిగింది. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కనే గుర్తుతెలియని దుండగులు వేటకొడవళ్లతో ఓ వ్యక్తిని నరికి చంపేశారు. రామగిరి ప్రాంతంలోని గీతాంజలి కాంప్లెక్స్‌లో సురేశ్ (37) మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్‌ను నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో సురేష్ ల్యాబ్‌లో ఉండగా, గుర్తు తెలియని దుండగులు మాస్కులతో వచ్చి వేట కత్తులతో ఒక్కసారిగా దాడిచేశారు. గుండెలో, మెడపై దారుణంగా నరికారు. తప్పించుకునే ప్రయత్నం చేసినా దుండగులు వదిలిపెట్టలేదు. దీంతో ఘటనా స్థలంలోని ఆయన మృతిచెందారు. కుటుంబ కలహాలా, పాత కక్షలు ఏమైనా ఉన్నాయా.. అనే కోణంలో టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలానికి డీఎస్పీ శివరాం రెడ్డి చేరుకుని వివరాలు సేకరించారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు.




# శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

మాతృభూమికిసే చేసేందుకు శివాజీ స్ఫూర్తి రావాలి

కేంద్రహోంమంత్రి అమిత్ షా

2

# పద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్య మృతి



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య శనివారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతిచెందారు. దరిపల్లి రామయ్య స్వగ్రామం ఖమ్మం రూరల్ మండలంలోని ముత్త గూడెం అక్కడే ఐదవ తరగతి వరకు చదువుకు న్నారు. ఆ పాఠశాలలో ఉపాధ్యాయుడు చెప్పిన మొక్కలు పెంపకం పాఠాలు రామయ్యను బాగా ప్రభావితం చేశాయి. ఆయన మరణం పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రామయ్య మరణం సమాజానికి తీరని లోటని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రాగాడ సాను భూతి తెలియజేశారు. ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవ మనుగడ లేదనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన వ్యక్తి వనజీవి రామయ్య అని సీఎం రేవంత్ అన్నారు. ఆయన సూచించిన మార్గాలు నేటి యువతకు మార్గదర్శకం అని సీఎం రేవంత్ అన్నారు. పర్యావరణ రక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వనజీవి రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రాస్థిస్తున్నట్టు సీఎం రేవంత్ తెలిపారు.




# ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దాం

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సమీక్ష

4

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# మీ "నిజాయితీకి" మా సలాం !

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రాల ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. అధికార బలం గొప్పదైతే పోలీసు వ్యవస్థకు ప్రభుత్వం అండదండగా ఉన్నట్లయితే ఎంతటి బలమైన కేసునైనా బలహీనపరిచి నిరూపించవచ్చునని నేటి కేసు విచారణ నిర్ధారణ జరిగిన విషయం స్పష్టం చేస్తుందన్నారు. కుటుంబ సభ్యుల వాంగ్మూలం, బంధుమిత్రుల వాంగ్మూలం మార్గమధ్యలో 130 మంది వివిధ రకాల మనిధుల వాంగ్మూలాలను సేకరించామని తెలియజేసిన పోలీస్ అధికారులు పాస్టర్ ప్రవీణ్ పగడాల ముందు వెనకాల వస్తున్న వాహనాలను సీసీ కెమెరాలు చూపించినప్పటికీ విచారణలో ఎందుకు తీసుకురాలేకపోయారన్నారు. క్రైమ్ సీన్ ఆధారాలను కనుమరుగు చేయడం కోసం సత్యదూరమైన ఆధారాలను కేసులో చేర్చి వాటిని నిజమని అధికారికంగా వెల్లడించడం పట్ల కోట్లాది ప్రజల అనుమానాలు నివృత్తి కాలేదన్నారు. ఎస్పీ చెప్పిన ఆధారాలనే ఐజి వెల్లడించడం పట్ల పాత అనుమానాలు ఇంకా బలపడ్డాయన్నారు.ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి పోలీసులకు ఆదేశించిన విచారణ ఏమిటి పోలీస్ అధికారులు నిర్వహించిన విచారణ ఏమిటనీ....క్రైస్తవ సమాజం సూటిగా అడుగుతుందన్నారు.పాస్టర్ ప్రవీణ్ పగడాలను భౌతికంగా చంపడమే కాకుండా ఆత్మీయంగా చంపే ప్రయత్నం చేస్తున్నప్పటికిని తన మరణం ప్రపంచ క్రైస్తవ్యాన్ని బైబిల్ గ్రంథంలోని స్తెఫను మరణంతో సమానంగా బలపరచబడిందన్నారు. ముందస్తు ప్రణాళికలో భాగంగానే ప్రభుత్వం అనుకున్నది సాధించినట్లుగా విచారణను ముగించిన పోలీసు అధికారులు అధికారికంగా వెల్లడించిన వివరాలను గమనిస్తే స్పష్టంగా అర్థం అవుతుందన్నారు.పత్రికా సమావేశంలో 70 కిలోమీటర్ల వేగంతో నడుపుతున్న వాహనం జారిపడి మనిషి పైన ఎలా పడుతుందంటూ పత్రికా సమావేశంలో లేవనెత్తబడిన ప్రశ్నకు ఐజీ సమాధానం చెప్పలేకపోయారన్నారు.ఏదేమైనా అధికారికంగా అధికార వ్యవస్థ బలపరిచిన ఆధారాలను మాత్రమే ప్రభుత్వం గానీ సమాజం గానీ ప్రజలు గానీ నమ్మాల్సి ఉంటుందని దానిని పోలీస్ అధికారుల ద్వారా బలపరచడం ప్రభుత్వం తన పనిని ముగించుకుందన్నారు. కోట్లాదిమంది ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం పోలీసు అధికారులచే క్రైస్తవ సమాజానికి సంబంధించిన ముఖ్యుల దగ్గర ఎవరెవరి వద్ద ఏమేం ఆధారాలు ఉన్నాయో 10 రోజులలో తెలుపండి అంటూ బహిరంగ ప్రకటన చేయించడం తద్వారా ఎవరు ఎలాంటి ఆధారాలు పోలీస్ అధికారులకు చేరవేయకపోవడంతో దాన్ని ఆసరాగా తీసుకున్న పోలీస్ అధికారులు కేసు విచారణను ముగిస్తున్నట్లు పత్రిక సమావేశం ఏర్పాటు చేసి సాధారణ యాక్సిడెంట్ గా నిర్ధారించి కేసు మూసి వేస్తున్నట్లు ప్రకటించారన్నారు. పైగా కేసుపై అసత్యంగా మాట్లాడితే కేసులు నిర్వహిస్తామంటూ క్రైస్తవ సమాజాన్ని తెలుగు రాష్ట్రాల ప్రజల్ని ఐజి స్థాయి అధికారి ప్రత్యక్షంగా హెచ్చరించడం పట్ల ప్రభుత్వ కుట్ర నిజాయితీని బలపరిచినట్లుగా కనిపించిందన్నారు. ప్రవీణ్ పగడాల మరణం విషయంలో జరిగిన విచారణతో తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా యావత్ భారతదేశంలో పోలీసు వ్యవస్థ ఈ విధంగానే ఉందా అంటూ కోట్ల మంది ప్రజలు పోలీసు వ్యవస్థ పట్ల అవిశ్వాసాన్ని బలపరిచే విధంగా కేసు విచారణ కొనసాగిందన్నారు. ప్రభుత్వాల లోపాలను ప్రశ్నిస్తే చాలు వెంటాడి వెంటాడి వేధిస్తూ వేధింపులకు గురి చేస్తున్నడమే కాకుండా రాజకీయ అనుభవాన్ని ఉపయోగిస్తూ అణిచివేతలో ప్రదర్శిస్తూ సామాన్య ప్రజల్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారన్నారు. పోలీస్ అధికారులు ప్రభుత్వ నాయకులు ఉద్యోగరీత్య గాని రాజకీయ రీత్యాగాని ప్రమాణ పూర్వకంగా న్యాయాన్ని కొనసాగిస్తామని పక్షపాతాన్ని, రాగద్వేషాలను వ్యవహరించమని ఉద్యోగంలోనికి ,రాజకీయంలోనికి వచ్చినప్పుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం విషయంలో అధికారులు చేసిన విచారణ ప్రభుత్వ ఆదేశాలతో పాటు పోలీస్ అధికారుల వ్యక్తిగత విచారణా రెండింటిని కలుపుకొని కేసును మూసివేసే ప్రయత్నాల్ని బలపరిచారనీ ప్రజలకు అర్థం కాలేకపోతుందన్నారు. అధికారులు చేసిన విచారణ ఏ విధంగా కొనసాగిందో స్పష్టంగా తెలియదు గాని జరగబోయే పరిణామాలు తప్పకుండా ప్రజా విశ్వాసాన్ని బలపరిచే విధంగా ఉండబోతున్నాయన్నది ముమ్మాటికి నిజమన్నారు. ప్రభుత్వ స్క్రిప్ట్ చదవడం కోసం ఎన్ని రోజులు కష్టపడాల్సిన అవసరం ఏంటని తెలుగు ప్రజలు క్రైస్తవ సమాజం చీదరించుకుంటున్నారన్నారు. ఇకనైనా పోలీస్ అధికారులు బావ స్వేచ్ఛ ప్రకటనకు భంగం కలిగించకుండా విచారణ ఆధారాలను పబ్లిక్ డొమైన్లో పొందుపరచాలన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆత్మగౌరవ మరణం ప్రభుత్వం పోలీస్ అధికారులు చిత్రీకరించిన కుట్రల్ని తెలుగు రాష్ట్రాల ప్రజలే తగిన సమయంలో చేదించుకోగలరన్నారు. ఎద్రి కూతలకు కారు కూతలు జోడైనట్లుగా కొంతమంది కుహనా శక్తులు పాస్టర్ మృతికి ముందే జరగబోయే విషయాలను వెల్లడించడం అంతా ప్లాన్ ప్రకారం ప్రభుత్వ పెద్దలు విచారణ అధికారులు దేశంలో ఎక్కడా లేనివిధంగా కేసు విచారణను నిజాయితీగా విచారించి క్రూరమైన హత్యగా భావించిన ప్రజల మనోభావాలకు విరుద్ధంగా సాధారణ యాక్సిడెంట్ గా నిర్ధారించడం ఏదైతే ఉందో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఘన చరిత్రలో నిలిచిపోయే సంఘటనగా ప్రభుత్వం బ్రతికున్నంత కాలం పాస్టర్ హత్య కేసు ప్రభుత్వాన్ని మదన పెడుతూనే ఉంటుందన్నారు. 50 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాస్టర్ మృతిని చాలా గొప్పగా చేదించాడని తన జీవితంలో ఇది ఒక గొప్ప అనుభూతిగా మిగిలిపోగలదని అభివర్ణించారు. ఎవరు నీతిని ప్రదర్శించారో ఎవరు అక్రమాలను నిజాలని నిరూపించే ప్రయత్నం చేశారో వాటన్నిటి దృష్ట్యా తాత్కాలికంగా సంతోషాలను వ్యక్తపరచుకుంటున్నప్పటికీ కాలం ఇవ్వబోయే తీర్పుకు దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అవ్వడం ఖాయమన్నారు. క్రైస్తవ సమాజమా, సామాన్య ప్రజలారా మనం కోరుకునే న్యాయం ఓడిపోయిందని దిగులు పడాల్సిన పని లేదన్నారు శాంతియుత మార్గంలో నిజాయితీ గల మార్గంలో మన వ్యక్తిగత హక్కులను కాపాడుకోవడం కోసం పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిని సీరియస్ గా తీసుకొని ఐక్యంగా నిలబడి ప్రభుత్వానికి,నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

# ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యం చాటారు

## వృక్షోరక్షతి రక్షితః నినాదంతో జీవించారు

## వనజీవి రామయ్య మృతికి కెసిఆర్, భట్టి, పొంగులేటి సంతాపం

**హైదరాబాద్,ఏప్రిల్12(జై భీమ్ న్యూస్):**

ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నత మైనదని అన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రపంచ పర్యావరణం కోసం సాగిన మానవ కృషిలో వనజీవిగా ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని కేసీఆర్ అన్నారు. అడవులు, పచ్చదనం అభివృద్ధి దిశగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన.. తెలంగాణకు హరితహారం ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దర్పల్లి రామయ్య అందించిన సహకారం గొప్పదని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తు తరాలకు మనం అందించే సంపద హరిత సంపదే కావాలని, భౌతిక ఆస్తులు కావని పునరుద్ఘాటించారు. పచ్చని అడవులను ధ్వంసం చేస్తూ, వన్యప్రాణులకు నిలువనీడ లేకుండా ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న పర్యావరణ వ్యతిరేక ధోరణులను నిలువరించడానికి, వర్తమాన పరిస్థితుల్లో వేలాది వనజీవి రామయ్యల అవసరం ఉన్నదని స్పష్టం చేశారు. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేసారు. శోకంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు పర్యావరణ పరిరక్షకులకు కేసీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వనజీవి రామయ్య మృతి రాష్ట్రానికి, దేశానికి తీరని లోటని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోటి మొక్కల ప్రధాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వనజీవి రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పారని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. వనజీవి మృతిపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వద్దిరాజు రవిచంద్రం సంతాపం వ్యక్తంచేశారు. పద్మశ్రీ వనజీవి రామయ్యను కోల్పోవడం చాలా బాధాకరమని మాజీ ఎంపీ సంతోష్ కుమార్ అన్నారు. చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేసిన నిజమైన ప్రకృతి యోధుడని చెప్పారు. రామయ్య కుటు-ంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వనజీవి మృతిపట్ల సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంతాపం తెలిపారు. ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి తీరని లోటన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించి, మొక్కలను బిడ్డలవలే పెంచారు. ఇంటిపేరునే వనజీవిగా మార్చుకొని కోట్లాది మొక్కలకు ప్రాణం పోశారు. పర్యావరణ హితమే తన ఊపిరిగా భావించిన ఆయన, ఆరోగ్యం సహకరించకున్నా మొక్కలు నాటే ఉద్యమాన్ని మాత్రం ఆపలేదు. వారి జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి. అలాంటి గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు.

# మతాల మధ్యచిచ్చు పెట్టే కుట్రలు

**అమరావతి,ఏప్రిల్12(జై భీమ్ న్యూస్):**

కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఏపీ ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. తన పత్రికలో తప్పుడు కథనాలు ప్రసారం చేయిస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్లో క్రైస్తవులు, ముస్లింలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి, తిరుమలలో గోవుల మృతి అంశాలను వాడుకుంటున్నారని మంత్రి కొల్లు మండిపడ్డారు.అందులో భాగంగానే టీటిడి ప్రతిష్టను దిగజార్చేందుకు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పన్నాగాలు పన్నుతున్నారని మంత్రి కొల్లు ఆరోపించారు. 100 గోవులు మృతిచెందాయంటూ ఎస్వీ గోశాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. అన్యమతాన్ని అనుసరిస్తూ నాస్థికుడిగా చెప్పుకునే కరుణాకర్ రెడ్డి.. టిటిడీపై చేయని కుట్రలు లేవని మంత్రి కొల్లు నిప్పులు చెరిగారు. తాళిబొట్ల కుంభకోణం, ప్లాస్మా టీవీల కుంభకోణం, డాలర్ల మాయంతోపాటు అధికారాన్ని అడ్డుపెట్టుకుని భూమన నిధులు సైతం దారి మళ్లించారని ఆరోపించారు. ఛైర్మన్గా తిరుమలలో బస్ టికెట్లపై అన్యమత ప్రకటనలు రాయించిన ఘన చరిత్ర భూమనదని భగ్గుమన్నారు. తిరుమల ఏడు కొండలను ఐదు కొండలుగా మార్చే కుట్రలు సైతం చేసి స్వామివారి ప్రతిష్టను దిగజార్చాలని కుతంత్రాలు పన్నారని ధ్వజమెత్తారు. అదే విధంగా నేడు మరోసారి గోవుల మృతి పేరుతో నాటకం ఆడుతున్నారని ఆగ్రహించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఓ మతానికి అంటగట్టి రాజకీయ లబ్ధిపొందాలని వైసీపీ చూసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ముస్లింలను సైతం రెచ్చగొట్టాలని చూశారని ధ్వజమెత్తారు. వక్ఫ్ బిల్లుపై పార్లమెంట్లో ద్వంద్వ వైకరి చూపి ముస్లింలను వైసీపీ మోసం చేయాలని చూసిందని మంత్రి కొల్లు దుయ్యబట్టారు. ఉద్దేశపూర్వకంగా మతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్న వైసీపీ నేతలపై పోలీసులు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి, సాక్షిపై ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాలో ఫిర్యాదు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# విజయశాంతి దంపతులకు బెదిరింపులు

**హైదరాబాద్,ఏప్రిల్12(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసుస్టేషన్లో విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదు చేశారు. 4 ఏళ్ల క్రితం చంద్రకిరణ్రెడ్డి తమను సంప్రదించి, సోషల్ మీడియాలో కంటె-ట్ క్రియేటర్గా తనను తాను పరిచయం చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతి వద్ద సోషల్మీడియా హ్యాండ్లర్గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు వివరించారు. చంద్రకిరణ్రెడ్డి మాతో కలిసి పనిచేస్తూ తన సొంత వ్యాపారాన్ని బలపరుచుకున్నారు. స్వలాభం కోసం మా పేరును వాడుకున్నారు. అతని పనితీరు నచ్చకపోవడంతో చంద్రకిరణ్ సేవలను వినియోగించుకోలేదు. మేం భాజపాలో ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడింది. ఆ పార్టీలో ఎదిగేందుకు చంద్రకిరణ్ మమ్మల్ని వాడుకున్నారు. భాజపాలో నుంచి బయటకు వచ్చాక అతడి నుంచి మెసేజ్ వచ్చింది. పెండింగ్లో ఉన్న నగదు చెల్లింపులు చేయగలరా అని అందులో ఉంది. ఈక్రమంలో మావద్ద బకాయిలు ఏమీ లేవని సమాధానమిచ్చాం. అయితే ఏప్రిల్ 6న చంద్రకిరణ్రెడ్డి బెదిరింపు సందేశం పంపాడు. బకాయిలు తీర్చకుంటే మీరు శత్రువులు అవుతారని మెసేజ్ చేశాడు. ఆమోదయోగ్యం కాని రీతిలో సందేశాలు ఉన్నాయి. చంద్రకిరణ్రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు వివిధ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. మీ ఇద్దరినీ చంపేస్తా - రోడ్డుకీడుస్తా అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులకు విజయశాంతి దంపతులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ విషయం వెలుగుచూసింది. అయితే చంద్రశేఖర్ పనితీరు నచ్చకపోవడం, సరైన ఫలితాలు రాకపోవడంతో శ్రీనివాస ప్రసాద్ అతడిని ఆఫీసు నుంచి పంపించేశారు. కొన్నాళ్లు సైలెంట్గా ఉన్న చంద్రశేఖర్.. ఇటీవల శ్రీనివాస్ ప్రసాద్కు మెసేజ్ చేశాడు. డబ్బులు ఎప్పుడిస్తారంటూ నిలదీశాడు. కాంట్రాక్ట్ కుదుర్చుకోకుండానే డబ్బులు ఎలా ఇస్తామని ఆయన అడగ్గా అసభ్యంగా దూషించాడు. ఏదైనా ఉంటే ఆఫీసుకి వచ్చిన మాట్లాడాలని ఆయన చెప్పగా తాను రానని చెప్పాడు. మరోవైపు ... తనకు డబ్బులు ఇవ్వాలంటూ విజయశాంతి భర్తకు చంద్రశేఖర్ మెసేజ్లు, మెయిల్స్ పంపుతూ వేధించసాగాడు. వాటికి శ్రీనివాస్ స్పందించకపోవడంతో.. చివరికి డబ్బులు ఇవ్వకపోతే నిన్ను, నీ భార్య విజయశాంతిని రోడ్డు మీదికి ఈడుస్తా.. ఇద్దరినీ చంపేస్తానంటూ చంద్రశేఖర్ బెదిరింపులకు దిగాడు.

# శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

## మాతృభూమికిసే చేసేందుకు శివాజీ స్ఫూర్తి రావాలి

## కేంద్రహోంమంత్రి అమిత్ షా

**ముంబై,ఏప్రిల్12(జై భీమ్ న్యూస్):**

ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి ప్రతీ భారతీయుడికి బోధించాలని, ప్రతీ తల్లి తన బిడ్డకు చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతీ భారతీయుడికి మాతృభూమికి సేవ చేయడం, సుపరిపాలనలో ఆదర్శవంతమైన మరాఠా సామ్రాజ్య స్థాపకుడి గురించి చెప్పాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర మంత్రి షా మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ని మహారాష్ట్రకే పరిమితం చేయవద్దని, ఆయన నుంచి దేశం, ప్రపంచం ప్రేరణ పొందుతుందని చెప్పారు. రాజమాత జిజియా బాయి యువ శివాజీ మనసులో మంచి విలువలను నింపారని, స్వరాజ్యం, స్వధర్మం, భాషను పునరుద్ధరించడానికి ఆమె ప్రేరణనిచ్చిందని అమిత్ షా అన్నారు. చిన్నతనంలోనే మొత్తం దేశాన్ని ఏకం చేసి విముక్తి చేయాలనే ఆలోచనను ఆమె శివాజీకి ఇచ్చిందని, జిజౌ మా సాహెబ్ కూడా హిందవి స్వరాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ మహారాజ్కి ప్రేరణగా నిలిచిందని చెప్పారు. భారతదేశంలో ప్రతీ బిడ్డ కూడా ఛత్రపతి చరిత్రను తెలుసుకోవాలని, వారికి తెలియజేయడం మనందరి బాధ్యత అని చెప్పారు. 12ఏళ్ల బాలుడు సింధు నుండి కన్యాకుమారి వరకు కాషాయ జెండాను ఎగురవేస్తానని ప్రమాణం చేశాడు. నేను చాలా మంది వీరుల జీవిత చరిత్రలను చదివాను, కానీ అజేయమైన సంకల్ప శక్తి, గొప్ప వ్యూహం, ఈ వ్యూహాన్ని విజయవంతం చేయడానికి సమాజంలోని ప్రజలందరినీ ఏకం చేయడం ద్వారా, మరాఠాలు అపజయం లేని సైన్యాన్ని నిర్మించారు. వారు మొఘల్ సామ్రాజ్యాన్ని నాశనం చేశారు. వారి పోరాటం ఫలితంగా దేశం రక్షించబడింది, భాష రక్షించబడింది. స్వాతంత్ర్యం తర్వాత, మనం ప్రపంచంలోనే ఉన్నతంగా నిలుస్తున్నాం' అని అమిత్ షా అన్నారు. నేడు హిందవి స్వరాజ్ కోసం బలమైన సంకల్పం ఏర్పడిందని, భారతదేశం స్వాతంత్ర్యం÷-ర వచ్చి 100 ఏళ్లు పూర్తి చేసుకునే సమయానికి ప్రపంచంలోనే తొలిస్థానంలో ఉంటామని ఆయన అన్నారు.

# వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

## సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో నష్టం

## పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు

## రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

**సిద్దిపేట, ఏప్రిల్12(జై భీమ్ న్యూస్):**



రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతకు కూడా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత ఎండాకాలం జిల్లాలో 1350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంటనష్టం జరిగిందని, ఇప్పటివరకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించలేదన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం రాజ్గోపాల్పేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. వడగండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారన్నారు. రాగుల బాలయ్య అనే రైతు, ఆయన సతీమణి బాలమ్మలకు మూడెకరాల పొలం ఉందని, రెండు లక్షల పైనున్న రుణాన్ని అప్పు తెచ్చి కట్టామని ఇంకా రుణమాఫీ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీ కాలేదని, రైతుబంధు పడలేదనే బాధలో ఉన్నాని చెప్పారు. అసెంబ్లీలో ఈ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పంటల బీమా తెస్తాం, రైతు బంధు రూ.15 వేలు ఇస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. వానకాలం రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. యాసంగి సగం మందికి వేసామన్నారు ఆ సగం మందికి కూడా పూర్తిగా రైతుబంధు రాలేదు. కేసీఆర్ హయాంలో అందరికీ రైతుబంధు డబ్బులు పడ్డాయి. ఈ ప్రభుత్వం కోతలు పెట్టాలని మొత్తం సర్వే నంబర్లలో అద్దెకరం, పావు ఎకరం ఎక్కువ ఉందనే సాకుతో రైతులకు రైతుబంధు ఆపారు. రూ.9 వేల కోట్ల రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే రూ.4 వేల కోట్లు- మాత్రమే ఇచ్చాం అంటున్నారు. ఇంకా రూ.5 వేల కోట్లు- పంటపెట్టు-బడి సాయానికి కోతపెట్టారు. వానకాలం రూ.9 వేల కోట్లు-, ఈ యాసంగి రూ.5 వేల కోట్లు-.. మొత్తం రూ.14 వేల కోట్లు- ప్రభుత్వం రైతులకు ఎగబెట్టింది. 14 వేల కోట్లు రైతుబంధు ఎగ్గొట్టి వాటిని రుణమాఫీలో ఇచ్చినట్టు చూపిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు కేసీఆర్ రైతుబంధు ఆపలేదు. పంట బీమాకు సంబంధించి బడ్జెట్లో డబ్బులు పెట్టి ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదు. వంట నష్టపరిహారం ఎకరానికి రూ.6 వేలు ఉంటే కేసీఆర్ రూ.10వేలకు పెంచారు. పోయిన ఎండాకాలం సిద్దిపేట జిల్లాలో 1,350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంట నష్టం జరిగింది. వాటికి ఇప్పటివరకు ప్రభుత్వం పరిహారం చెల్లించలేదు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆరుగాలం కష్టం చేసిన రైతులకు నోటికాడి బుక్క కొట్టినట్టు- అయింది. నంగునూరు మండలంలో 11 గ్రామాల్లో దాదాపు 5,300 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు- గుర్తించాం. ఒక సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాలు పంట నష్టం జరిగిందని అంచనా. 2500 ఎకరాల హార్టికల్చర్ పంటలు కూడా నష్టపోయాయి. ఇన్పుట్ సబ్సిడీతోపాటు యాసంగి రైతుబంధు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రైతు బీమా విషయంలో కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. చాలామంది చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదు. వెంటనే చనిపోయిన రైతు కుటు-ంబాలకు రైతు బీమా డబ్బులను విడుదల చేయాలి. కేసీఆర్ ప్రభుత్వంలో అనేక విత్తనాలు సబ్సిడీ కింద ఇచ్చేవారు. కందులు, పెసర్లు, వరి లాంటి విత్తనాలను సబ్సిడీ కింద ప్రభుత్వం అందించేది. ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలను అందుబాటు-లో పెట్టి రైతులకు సకాలంలో అందించాలని కోరుతున్నాం. పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీతో పాటు వచ్చే వానకాలానికి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కౌలు రైతుల గురించి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు. ఇటు- రైతు బంధు రాక ఇన్పుట్ సబ్సిడీ రాక కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే వడగండ్ల వానకు పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా ఇన్పుట్

## సంపాదకీయం

# రేడియో అన్నయ్యగా సుప్రసిద్ధులు

పిల్లలారా రారండోయ్... బాల బాలికలు రారండోయ్... బాలల ప్రోగ్రాం విన రారండోయ్... అంటూ ప్రారంభమై, పాటతో మొదలై... 'పోదామా ఇక పోదామా ఇళ్లకు... మన ఇళ్లకు...అనే ముగింపుతో వినిపించే రేడియోలో ప్రసారమయ్యే బాలానందం కార్యక్రమం కోసం పిల్లలే కాదు...పెద్దలు సైతం ఉత్సాహంతో ఎదిరిచూసిన పాత జ్ఞాపకాలు అయిదు పదుల వయసు దాటిన వారికి చేటుగి పోనివి. రేడియో అన్నయ్యగా న్యాయ పతి రాఘవరావు, రేడియో అక్కయ్యగా ఆయన సతీమణి కామేశ్వరి కలిసి ఆకాశవాణి ద్వారా నిర్వహించిన పిల్లల కార్యక్రమాలు మరిచి పోలేనివి. న్యాయపతి రాఘవరావు పేరు నేటి తరానికి తెలియక పోవచ్చు. అయితే రేడియో ప్రధాన మనో రంజన సాధనంగా ఉన్న పాతకాలపు రోజుల్లో రేడియో అన్నయ్యగా ఆయన సుపరిచితులు. పిల్లలే సర్వస్వంగా ఎంచి, పిల్లల కోసం ఆయన ఒక్కరే కాక, సహధర్మచారిణి అయిన కామేశ్వరితో కలిసి ఎన్నో పిల్లల కార్యక్రమాలను నిర్వహించారు. బాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళా కోవిదుడు, రచయిత. నాటి రేడియో శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించు కున్నారు.న్యాయపతి రాఘవరావు (ఏప్రిల్ 13, 1905 – ఫిబ్రవరి 24, 1984) రేడియో అన్నయ్యగా ప్రసిద్ధుడు, ఆంధ్ర బాలానంద సంఘం సంస్థాపకుడు, బాలసాహిత్యవేత్త, బాలబాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళాకోవిదుడు, రచయిత. పిల్లల కోసం ఎవరూ, ఏ సంస్థా, ఏ ప్రభుత్వమూ చేయనంత కృషి సలిపారు రాఘవ రావు. 1905వ సంవత్సరం ఏప్రిల్ 13న ఒరిస్సాలోని బరంపురంలో ఆయన జన్మించారు. తండ్రి న్యాయపతి రామానుజస్వామి ప్రముఖ న్యాయవాది. పాఠశాల చదువు అనంతరం విజయనగరంలోని మహారాజ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసారు. 1934లో కామేశ్వరితో పెళ్ళయింది. "రేడియో అక్కయ్య"గా పేరుగాంచిన న్యాయపతి కామేశ్వరి ఆమే. రాఘవరావుకు బాల్యం నుంచి పిల్లలంటే ప్రాణం. వారికి కథలు చెప్పటమన్నా, నటించి చూపటమన్నా మహా ఇష్టం. పాఠశాలలో వక్తృత్వ పోటీల్లో కథలు చెప్పే పోటీల్లో ప్రథమ బహుమతులన్నీ ఆయనకే సొంతం, సొత్తు అయ్యేవి. డిగ్రీ అయ్యాక, మద్రాసులో "ది హిందూ" పత్రికలో విలేఖరిగా జీవితం ప్రారంభించి, పది సంవత్సరాల తరువాత, దానికి రాజీనామా చేసి, ఆకాశవాణిలో కాంట్రాక్టు పద్ధతిపై చేరారు. ఆ రోజుల్లో బీ.బీ.సీ లోని పిల్ల కార్యక్రమాల తరహాలో మన దేశంలో కూడ రేడియో చిన్న పిల్లల కొరకు రేడియో ప్రసారాలను చేపట్టాలని అప్పటి ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఒక నిర్ణయం తీసుకుంది. మద్రాసు రేడియోలో పిల్లల కార్య క్రమాలను దుర్గాబాయి దేశముఖ్ నిర్వహించే వారు. 1933 లో రాఘవ రావు, కామేశ్వరి జంటకు ఆ అవకాశం వరించింది. అక్కడ చేరిన తరువాత చిన్నపిల్లల కార్యక్రమాలను ప్రతి వారం నిర్వహించే పద్ధతిని ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తూ క్రమంగా రాఘవరావు "రేడియో అన్నయ్య"గా పేరొందారు. ప్రతి ఆదివారం "ఆటవిడుపు" అనే కార్యక్రమం ప్రారంభించి, తెలుగు బాల బాలికలను... రారండోయ్ రారండోయ్... పిల్లల్లారా రారండోయ్ అంటూ పిలుపు నిచ్చారు. ఆయనకు చేదోడు వాదోడుగా ఆయన శ్రీమతి న్యాయపతి కామేశ్వరి అండగా నిలిచి ఆ కార్యక్రమాలను విజయవంతం చేసి "రేడియో అక్కయ్య" గా పేరొందారు. రేడియోలో పనిని వారు ఉద్యోగంగా కాకుండా ఒక ఉద్యమంగా భావించారు.ఆటవిడుపు కార్యక్రమానికి శ్రోతల సంఖ్య విపరీతంగా పెరిగి పోయింది. దాంతోపాటే ఆ కార్యక్రమంలో పాల్గొనే పిల్లల సంఖ్యకూడా ఎక్కువ కావటంతో పది సంవత్సరాల లోపు పిల్లలకు శనివారం బాలానందం అనీ, పది సంవత్సరాలు పైబడిన వారికి ఇతర కార్యక్రమం పెట్టి బాలబాలికల సృజనాత్మక శక్తిని పెంపొందించే ప్రయత్నంలో రేడియో అన్నయ్య ఎంతో కృషి చేశారు. వారిని ఒడిలో కూర్చో పెట్టుకుని లాలించి, ముద్దాడి, ముద్దు ముద్దు పాటలు పాడిస్తూ, వారి పాట కనుగుణంగా నోటితో రకరకాల ధ్వనులను చేస్తూ మధ్య మధ్యలో అగ్గిపెట్టితో చిత్రవిచిత్ర ధ్వనులు చేస్తూ ఆ కార్యక్రమం వింటున్న వారికి గిలిగింతలు పెట్టే వారు. వాస్తవానికి ఆ కార్యక్రమం కోసం పిల్లలకన్నా పెద్దలే ఆతృతగా వేచి చూసేవారన్నది వాస్తవం. రేడియో అన్నయ్య సృష్టించిన పాత్రల్లో "మొద్దబ్బాయి, పొట్టిబావ, చిట్టిమరదలు, దొడ్డమ్మ" శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయన "బారెల మూకుడు, కొంటె కిష్టయ్య, పిల్లలకే స్వరాజ్యం వస్తే, వీమ కథ, ఏనుగొచ్చిందేనుగు, ఐది గంట, మడతకుర్చీ, రామూ సోమూ, పిల్లల దొంగ" ఇంకా అనేక హాస్య నాటికలు, గమ్మత్తు నాటికలు, చిట్టి నాటికలు దాదాపు వన్నెండు వందలకు పైగా రచించి వాటిని పిల్లలతో వేయించారు. దాదాపు పది చలన చిత్రాలలో కూడా పిల్లలచే వేషం వేయించారు. అనేక గ్రామఫోను రికార్డులు ఇచ్చి పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎవరూ, ఏ సంస్థా , ఏ ప్రభుత్వమూ చేయనంత కృషి సలిపారు. 1940లో మద్రాసులో ఆంధ్ర బాలానంద సంఘం స్థాపించారు. రేడియో కార్యక్రమాల అనంతరం అన్నయ్య చేపట్టిన మరో బృహత్కార్యం బాలల కోసం "బాల" పత్రికను ప్రచురించడం. అంతవరకూ పిల్లలకంటూ ఒక పత్రిక లేదు. "బాలకేసరి" అనే పత్రిక కొంతకాలం వచ్చినా అది వెంటనే ఆగిపోయింది. రేడియో అన్నయ్య పిల్లల పత్రిక అవసరం గుర్తించి 1945లో బాల పత్రిక స్థాపించి బాల సాహిత్యంలో అనేక ప్రయోగాలు చేశారు. అది అపారమైన ప్రభావాన్ని చూపింది. రేడియో అన్నయ్య స్థాపించిన "ఆంధ్ర బాలానంద సంఘం" విజయభేరి మ్రోగించింది. 1956లో హైదరాబాదు లో బ్రాంచి కూడా వెలసింది. అనంతరం ఈ విజయం గ్రహించి బాలబాలికల పత్రికల సంఘాలు అవశ్యకతను గుర్తించి అనేక బాలానంద సంఘాలు ఏర్పడ్డాయి. బాలపత్రికలు ఎన్నో వెలిశాయి. జవహర్ బాలభవన్ (1966), ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ (1976) స్థాపనకు ఆయన విశేషమైన కృషి చేశారు. ఆ సంఘంలో అనేక చక్కని కార్యక్రమాలు ఇప్పటికీ జరుగుతున్నాయి. సంగీతం, నాట్యం, నాటకం, మేజిక్, హిప్నాటిజం రంగాల్లో కూడా శిక్షణనిస్తూ అదొక బాలల దైవమందిరంగా అలరారుతోంది. బాలబాలికల ప్రగతికై పాటుబడిన న్యాయపతి రాఘవరావుకు సంతానంలేదు. రేడియో అన్నయ్య , అక్కయ్యల కున్న లక్షల ఆస్తిని ఆంధ్ర బాలబాలికలకే ధారాదత్తం చేసిన త్యాగ ధనులు.బాలబాలికల ఆటపాటలకు, వారిలో నిక్షిప్తమై ఉన్న సహజమైన కళాకౌశలానికి ప్రోత్సాహం అందించే వేదిక కోసం ప్రభుత్వంచే బాలల అకాడమీ స్థాపింప చేసి, ఆయన ఆశయాన్ని సాకారం రేడియో అన్నయ్య ధన్యులు. బాలానందం రేడియో అన్నయ్య 1984 ఫిబ్రవరి 24న పరమపదించారు. రేడియో అన్నయ్య శత జయంతి సందర్భంగా తపాలా శాఖ ఒక ప్రత్యేక కవరు విడుదల చేసింది.




# మతోన్మాదానికి అంబేద్కర్ ఓ సవాల్

స్వాతంత్ర్య భారతదేశం అంబేద్కర్ 134వ జయంతి జరుపుకోవటానికి సిద్ధమవుతున్న సందర్భంలో ఒక పక్కపార్లమెంట్ సాక్షిగా జరిగిన ఘోర అవమానం.మరోపక్క ఆయన ఎన్నడూ లేనంత ఎత్తుకు ఎదిగినట్లు కనిపి స్తున్నది.అనేకముఖ్య ఘట్టాల్లో, ఉద్యమాల్లో నవభారత నిర్మాణం, ప్రజాస్వామ్యం, సామాజిక రుగ్మతలు లేని దేశం కోసం అంబేద్కర్ కృషి చేశారు. ఆయన జీవితానుభవంలో గుర్తించిన సామాజిక సమస్యలు, ఉద్యమాలు, అధ్యయనం, ఆలోచనలను ప్రయోగాత్మకంగా పరిశీలించాలి. భారత సమాజం గురించి ఆయన లోతుగా పరిశీలన చేసి లేవనెత్తిన అనేక ప్రశ్నలు నేటికీ సజీవంగా నిలిచి ఉండటం,ఆయన కృషిని,ప్రాధాన్యతని నేటికీ గుర్తు చేస్తున్నాయి.1871 ఏప్రిల్ 14వ తేదీన మధ్య భారతదేశంలో మౌ అనే ప్రాంతంలో, మత భావాలను విశ్వసించే,పేద మెహర్ కుటుంబంలో భీమ్ రావ్ అంబేద్కర్ జన్మించారు.పాఠశాల విద్యాభ్యాసం సతారాలోను, కళాశాల విద్యాభ్యాసం ముంబైలోను పూర్తిచేసిన అంబేద్కర్ 1913-17లో కొద్దికాలం పాటు బరోడా మహారాజు దగ్గర సేవలందించారు.లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ కొలంబియా విశ్వవిద్యాలయంలో, గ్రేస్ ఇన్ బాక్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్య నభ్యసించిన ఈ నవయువకుడు ఆనాటి సమకాలీన రాజకీయ నాయకుల్లో చాలా మందికి లేనటువంటి, అమోఘమైన పాండిత్యాన్ని సంపాదించారు. సామాజిక అడ్డంకులు ముఖ్యంగా పక్షపాత వైఖరి, సామాజిక అణచివేతలు, కులపీడనలు వంటివి ఎదుర్కొని ఈ ఘనత సాధించారు. 1920లలో తొలినాళ్లకే అంబేద్కర్ ఎంఎ, పిహెచ్‌డి అర్ధశాస్త్రంలో ఎమ్మెస్సీ,డి.ఎస్.సి, బారిస్టర్ ఎట్ లా పూర్తి చేశారు.తనకి ముప్పై ఏండ్లొచ్చేసరికే ప్రముఖ విద్యావేత్తలు, అధ్యయనకారులు తమ జీవితకాలంలో సాధించలేనన్ని నిజ జీవితఅనుభవాలను అంబేద్కర్ గడించారు. నాలుగు దశాబ్దాల తన ప్రజాజీవితంలో అనేక వివాదాస్పద అంశాలలోనూ, అధిగమించటానికి వీలు లేనటువంటి సామాజిక అంధకారంలో నుంచి వెలుతురులా ఉద్భవించారు. అలెగ్జాండర్ గోల్డెన్‌వైసర్ 1916మే నెలలో సామాజిక శాస్త్రాలపై సెమినార్ జరిపినప్పుడు, మొట్టమొదటి సారిగా అంబేద్కర్ భారతదేశంలో కులాల తీరు తెన్నులు, పుట్టుక, అభివృద్ధి అనే అంశంపై చాలా అద్భుతమైన పత్రాన్ని అందించారు. పారదర్శకత, నిజాయితీ, పట్టుదల వంటి అపూర్వగుణాలు కలిగిన ఉదారవాది డా.అంబేద్కర్. తాత్వికంగా మొదట ఆదర్శవాదం వైపు మొగ్గినప్పటికీ, అంతిమంగా బుద్ధుని సిద్ధాంతం వైపు ఆకర్షితుడయ్యారు. మార్క్సిజం పుస్తకాలను కూడా చాలా లోతుగా అధ్యయనం చేశారు. 1950లో ఆయన న్యాయశాఖ మంత్రిగా ఉండి హిందూ కోడ్ బిల్లు తెచ్చినప్పుడు, అదే జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా అంబేద్కర్‌ను దెబ్బతీశారు. అంబేద్కర్ జీవించినంత కాలం, ఆయన ప్రత్యర్థులు, విమర్శకులు మరీ ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు, ఆయన్ను ఆ యుగంలోని వ్యూహాత్మక లక్ష్యాన్ని గుర్తించలేని వ్యక్తిగా పదేపదే అభివర్ణించేవారు.ఆ ప్రచారం బాగా ప్రాచుర్యం పొంది, ఆఖరికి మీడియా కూడా ఆయన్ను ఒక రెండో తరగతి దేశనాయకుడిగా,షెడ్యూల్డ్ కులాలకే పరిమితమైన నాయకుడిగా చిత్రీకరించింది. వస్తుగతంగా చూస్తే ఆయనంత ఉన్నత వ్యక్తి, సాహసోపేతమైన దేశ నాయకులు చాలా తక్కువమంది ఉన్నారన్నది సుస్పష్టం. కాంగ్రెస్ ఆధ్వర్యంలో నడిచిన స్వాతంత్ర్య పోరాటంలో దీనికి తగినంత ప్రాధాన్యత ఇవ్వబడలేదు. దేశ రాజకీయ దృక్పథంలో ఎప్పుడూ నికరంగా కేంద్ర స్థానం వహిస్తూ, తీవ్రవాద శైలితో, సామాజిక అంశాల్లో ఎటువంటి సర్దుబాటు ధోరణి ప్రదర్శించకుండా ఎన్నో ఉద్య మాలకు నాయకత్వం వహించారు అంబేద్కర్. సమాజంలోని అసమానతలు, మతాల్లో ఇమిడి ఉన్న అణచివేత ధోరణులు, సాంప్రదాయ వారసత్వాలు, మెజారిటీ సమాజం రుద్దిన విలువలను గమనించారు. అంబేద్కర్ రాజ్యాంగసభలో,రాజ్యాంగ ముసాయిదా రూపకల్పన కమిటీకి అధ్యక్షత వహించి,ప్రధాని నెహ్రూ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్‌లో కొంతకాలం ఉన్నప్పటికీ, భారత రాజకీయాల్లో కాంగ్రెసేతర, కాంగ్రెస్ వ్యతిరేక భావధారకు ఆయన్నే మనం ఆద్యుడిగా పరిగణించాలి.కానీ వాటికి భిన్నంగా హిందూ మితవాదం బాగా పైచేయి సాధించి,మెజారిటీ మతమౌఢ్యం, సామాజిక అభివృద్ధి నిరోధకత్వాలు సాగిస్తున్న రాజకీయ,సిద్ధాంత ఎదురుదాడి ప్రస్తుత దేశపరిస్థితికి అద్దం పడుతున్నాయి. అంబేద్కర్ వారసత్వాన్ని సొంతం చేసుకోవడానికి హిందూత్వవాదులు చరిత్రసారాన్ని వక్రీకరించి మరీ ప్రయత్నాలు సాగిస్తున్నారు.ఇటువంటి పరిస్థితుల్లో కులవ్యవస్థపైనా,చాతుర్వర్ణ, సనాతన ధర్మాల పైనా ప్రతిఒక్కరూ పోరాడాలి. అంటరానితనాన్ని మార్పు లేకుండా యధాతథంగా నిలిపి ఉంచే సామాజిక దొంతరలపైనా హిందూ ధర్మశాస్త్రాల ఆధిపత్యం వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలపై నేడు ఉద్యమించాలి. ప్లాటో రిపబ్లిక్ ఏ కారణం వల్ల వైఫల్యాన్ని ఎదుర్కొందో,సరిగ్గా అదే కారణం మూలంగానే చాతుర్వర్ణ వ్యవస్థ కూడా తప్పని సామాజిక తిరుగుబాటుదారుడైన,ఈ పీడిత వర్గ మేధావి హెచ్చరించారు. ఈ దుర్మార్గ వ్యవస్థ మూలంగా హిందువుల్లో దిగువ వర్గాలు ప్రత్యక్షంగా కార్యాచరణలోకి దిగకుండా పూర్తిగా నిస్సహాయులుగా చేయబడ్డారని అంబేద్కర్ వేలెత్తి చూపి ఇంతకంటే నీచమైన సామాజిక వ్యవస్థ మరొకటి రాబోదని హెచ్చరించారు.ఈ వ్యవస్థ ప్రజలను పరస్పర సహాయ కార్యకలాపాలు చేయనివ్వకుండా కుంటుపరిచి,వారిని నిస్సహా యులుగా,చచ్చుబడిన వారిలా చేస్తుందని తెలిపారు.ఆయన సామాజిక, ఆర్థిక,ప్రజాస్వామ్యం కోసం ఉద్యమిస్తూనే ఈ వ్యవస్థ రాజకీయ రంగంలో కలగజేసే ప్రభావాలపై దృష్టి సారించి అవిరళమైన కృషి చేశారు. ధర్మశాస్త్రాలపై ఉన్న విశ్వాసాన్ని సర్వనాశనం చేయడం,వాటి పునాదిగా గల కులపరమైన నిరంకుశత్వాన్ని నాశనం చేయడమే దీనికి వాస్తవ పరిష్కారమని అంబేద్కర్ భావించారు.ఇటువంటి విషయాల్లో గాంధీ అర్ధ శతాబ్దానికి ముందే 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ హిందూ మతానికి ఓసవాల్' అని ప్రకటించాడంటే అందులో ఆశ్చర్యమేమీలేదు. నిజంగానే ఆయన ఈనాటికీ ఒక సవాల్ గానే నిలిచి ఉన్నారు.అందువల్లనే హిందూత్వ వాదులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కూటమికి చెందిన కొన్ని శక్తులు నేడు ఆయనను నిర్లక్ష్యం చేయలేని స్థితిలో ఉన్నాయి. సామాజిక పురోగతిని నిరోధించటానికి పూనుకున్న వారిని వ్యతిరేకిస్తూ, సామాజిక ఛాందసవాదం, అవకాశవాద రాజకీయాలపై యుద్ధాలు సాగిస్తూ 1940 దశకం చివరిలో, 1950 దశకం తొలిలో హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టే ప్రయత్నాలకు నాయకత్వం వహించారు.కానీ ఛాందసవాద శక్తులు ఆయన ప్రయత్నానికి వెన్నుపోటు పొడిచాయి. వారసత్వం, వంశపారంపర్య పాలననూ,ఏక పార్టీ వ్యవస్థను ఆయన ద్వేషించారు.ఒకే పార్టీ ప్రజామోదమైన ప్రభుత్వాన్ని నడపటం అంటే,నిరంకుశత్వం తెరవెనుక నుండి పాలన సాగించే ఒక రూపంగా ప్రజాస్వామ్యం తయారవ్వడాన్ని అనుమతించడమే అనేది అంబేద్కర్ ప్రముఖ సూత్రీకరణల్లో ఒకటి.నిరంకుశత్వం ఎన్నికయినదయినప్పటికీ, అది నిరంకుశత్వం కాకమానదు. నిరంకుశత్వం కూలదోయబడే అవకాశం ఉండటం,దాన్ని తోక ముడిచేటట్లు చేయగల అవకాశం ఉండటం,దాని ప్రత్యర్థి పార్టీ దాని స్థానంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉండటమే నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నిజమైన గ్యారంటీ అని అంబేద్కర్ హెచ్చరించారు. ఏకపార్టీ పాలన ప్రాతిపదికన గానీ,లేదా నిద్రపోయే హక్కులని నిద్రపోనీ అనే సామాజికతత్వ ప్రాతిపదికతో ఉండే రాజకీయ సుస్థిరత గానీ అంబేద్కర్‌కు గిట్టని విషయాలు. అంబేద్కర్ దూరదృష్టితో వెలిబుచ్చిన రాజకీయ భావాల్లో రెండు నేటి కాలానికి కూడా వర్తిస్తాయి.వాటిలో మొదటిది రాజకీయ స్వేచ్ఛలను ఒక గొప్ప వ్యక్తి పాదాల కింద ఉండనివ్వకండని,రెండోది రాజకీయాలలో భక్తి లేదా వీరాధన ఉంటే అది అధోపతనానికి దారి అని చెప్పారు.అందుకే రాజకీయ ప్రజాస్వామ్యాన్ని సామాజిక ప్రజాస్వామ్యంగా తీర్చిదిద్ది,వైరుధ్యాలను పరిష్కరించాలని లేకపోతే అవి ప్రజాస్వామ్య పునాదుల్ని నాశనం చేస్తాయని అంబేద్కర్ ఆనాడే హెచ్చరించారు.కాబట్టి నేడు ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సంక్షోభాలను అధిగమించేందుకు పోరాడటమే ఆయనకు నేడు మనమిచ్చే నిజమైన నివాళి.



# ప్రజల మనిషి శ్రీపాదరావు

దుద్దిళ్ళ శ్రీపాదరావు (మార్చి 2, 1935 – ఏప్రిల్ 13, 1999) సీనియర్ కాంగ్రెస్ శాసనసభ్యులు, శాసనసభ స్పీకరుగా పని చేశారు. 1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందిన మౌళి పటేల్ రాధాకిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించారు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన అయన ప్రాధమిక విద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తిచేశారు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్‌లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం కొన్ని రోజులు చేశారు. ఆ తరువాత నాగపూర్‌లో న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్. ఎల్. బి. పూర్తి చేసి ప్రాక్టీసు పెట్టారు. తండ్రి మరణాంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చేయాలని ప్రజలు ఒత్తిడి చేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రాజకీయాల్లోకి అడుగిడాలని స్నేహితులు, హితులు ప్రోత్సాహించారు. ఆ దిశగా అడుగులు వేస్తూ పోటి చేసి మొదటిసారి సర్పంచ్ గా ఎన్నుకో బడ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎం బి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచారు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎల్ ఎం బి బ్యాంకు ఛైర్మన్ ఎన్నిక ఎంతో సహకరించింది. దీంతో పూర్తిగా నియోజకవర్గానికే ఆయన సుపరిచితమైనారు. పదవివస్తే ముఖం చాటు చేసుకునే నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకునిగా ఎదిగారు. 1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మేల్యెగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాదించ గలుగుతారా? అనే అంశం పై స్వ, విపక్షాలలో చర్చ జరిగింది. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసనసభ నియోజక వర్గం నుండి పోటీగా సంజయ్ విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి పోటీ పడ్డారు. వీరిద్దరి మధ్య గట్టి పోటి నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. కరీంనగర్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ తరపున మంథని ప్రాంత ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయనకు పి. సి.సి. సభ్యునిగా స్థానం కల్పించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగా ఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవి అలంకరించారు ఆ పదివికి వన్నె తెచ్చారని ఎంతో మంది ప్రముఖుల, రాజకీయ విశ్లేషకుల ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగిన రాజకీయ నాయకుడు కావడంతో ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన మహా మేధావి కనుక ప్రభుత్వ విధి - విధానాలపై అసెంబ్లీలో చురుకైన పాత్ర పోషించి, ఆ పదివికే వన్నె తెచ్చారని ఎంతో రాజకీయ విశ్లేషకులు కితాబిచ్చారు. 1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలయ్యారు. అయిన ఓటమి పాలయిన ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చారు. తన ఓటమికి విమర్శ కూడా చేయకుండా హుందాగా వ్యవహరించి, తన ప్రజాభిమాన్ని మరింత చూరగొన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి బాగాగులను ఎల్లవేళలా యోచించే ఆయనను మృత్యువు నక్సల్స్ రూపంలో కబళించింది.1999 ఏప్రిల్ 13న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంతటా విషాద ఛాయలు అలుము కున్నాయి. మంథని ప్రాంతమంత శోక సాగరంలో మునిగి పోయింది. మహాదేవపూర్ మండలం అన్నారం కు తన అనుచర వర్గంతో వెళ్లి వస్తున్న క్రమంలో మార్గమధ్య లోని అడవుల్లో శ్రీపాదరావు వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలి తీసుకెళ్ళి తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారనే వార్త తెలవగానే ప్రజలలో నక్సల్స్ పై ఆక్రోశం ఒక్కసారిగా ఉప్పెనల బయటికి వచ్చింది. ప్రజా నాడి అయిన శ్రీపాదరావును హత మార్చిన విషయం తెల్సుకున్న ప్రజలు నక్సల్స్ ను ఎవరిపైన మీ యుద్ధం ప్రజల పైననా? ప్రజా హృదయం పైననా?"అంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకున్ని నిష్కారణంగా హత మార్చిన నక్సల్స్ పై విమర్శలు వెల్లు వెత్తాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పతి పోరు బాట పట్టినట్లు చెప్పుకొనే నక్సల్స్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం ప్రతి ఒక్కరు ప్రత్యక్షంగా విమర్శించారు. అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు సైతం హుటా హుటిన మార్చురీలో ఉన్న మృత దేహాన్ని చూసేందుకు తరలి వచ్చారు. నక్సల్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వేల మందికి పైగా కన్నీటి పర్యంతమై శ్రీపాదరావు అంత్య క్రియల్లో పాల్గొన్నారు. అనంతరం పీపుల్స్ వార్ అగ్రనాయకత్వం, కేంద్ర కమిటీ సభ్యుడు సంతోష్, శ్రీపాదరావును హతమార్చడం నక్సల్స్ చారిత్రాత్మక తప్పిదం అని పేర్కొన్నాడు. ఒక ప్రజా నాయకున్ని అన్యాయంగా చంపామంటూ తప్పును ఒప్పుకునారు.



జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# మద్యం సేవించి వాహనం నడపడం నేరం చట్టపరమైన చర్యలు తప్పవు

**పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

మద్యం సేవించి వాహనం నడపడం నేరమని, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగాని, పరోక్షంగాని రోడ్డు ప్రమాదాలకు ప్రధానకారకులు కావడంతో కొన్ని సందర్భల్లో సదరు మద్యం సేవించి వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది దృష్టిలో వుంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించి వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగం వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు చేపట్టడం జరుగుతుందని, అలాగే గ్రామీణా ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించబడుతున్నాయి. ప్రధానం వరంగల్ ట్రై పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే తనీఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట పర్చడం ద్వారా వాహనదారులకు కోర్టులో జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో గత నెల రోజుల్లో ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో మొత్తం 3029 కేసులు నమోదు కాగా, ఇందులో 53 మందికి వాహనదారులకు జైలు శిక్ష విధించగా, మరో 15మంది వాహనదారులకు సామాజిక సేవ చేయాలంటూ కోర్టు తీర్పు నివ్వగా, 15లక్షల 72వేల ఆరువందల రూపాయలు వాహనదారులు ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. మీ కుటుంబాన్ని దృష్టిలో వుంచుకోని వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని, మీరు చేసే తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు కొందరైతే మరి కొందరు అంగవైకల్యంగా జీవితాలను కొనసాగిస్తూన్నారని, ఇకన్నైన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, వాహనదారులు మీ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.




# ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దాం

**రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సమీక్ష**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఉమ్మడి వరంగల్ జిల్లాను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధి పనులను చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత టెండర్ దారులను బ్లాక్ లిస్టు లో పెట్టాలన్నారు. రోడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి బేషజాలు లేకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో పెద్ద జిల్లా అయిన వరంగల్ ను అభివృద్ధి చేసుకోవడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. ఎస్సీ డెవలప్మెంట్ కింద ఇచ్చిన సిసి రోడ్లను అధికారులు పూర్తి చేయాలన్నారు. అధికారులు కాంట్రాక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పూర్తయ్య విధంగా దృష్టి సారించాలన్నారు. పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వారం రోజుల్లో అన్ని టెండర్లు పూర్తిచేసుకుని పనులను ప్రారంభించాలన్నారు. రోడ్లు ఇక అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టడానికి సమీక్ష సమావేశాన్ని అధికారులతో నిర్వహించినట్లు పేర్కొన్నారు. పనులు నాణ్యతగా ఉంటేనే బిల్లులు చెల్లిస్తామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బాగా పనిచేసిన కాంట్రాక్టర్లకు మిగతా చోట్ల పనులను అప్పగిస్తామన్నారు. గడువును నిర్ణయించుకొని పనులు పూర్తయ్య విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేస్తూ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తికానిచోట్ల పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంకుల మరమ్మతులు ఉన్నట్లయితే సత్వరమే చేయించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల సంఖ్య తక్కువ ఉన్నచోట్ల సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి అనితా రామచంద్రన్ కు సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, తదితర సౌకర్యాలను సమకూర్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గం లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కంకర వేసిన రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు పూర్తి అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. జనగామ జిల్లాలో రోడ్లు, ప్రభుత్వ భవనాలు, వంతెన, ఇతర అభివృద్ధి పనులు, సమస్యలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మహబూబాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తమ నియోజకవర్గాలలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగరంలోని అంగన్వాడి కేంద్రాల్లో సరైన వసతులు లేవని, వసతులు కల్పించాలని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో వరంగల్ మహబూబాబాద్ ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పంచాయతీరాజ్ ఈఎన్సీ కనక రత్నం, ఆర్డబ్ల్యూఎస్ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఒక్క బాత్రూమ్ కోసం రూ.1.65 లక్షలు

## ఒకే దెబ్బకు దేశంలోని అన్ని పెట్రోల్ బంకులకు గుణపాఠం నేర్పిన మహిళ

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

భారతదేశంలో పెట్రోల్ బంకులు కేవలం పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాలు లభించే ప్రదేశాలు మాత్రమే కాకుండా అక్కడ కొన్ని ఉచిత సౌకర్యాలు కూడా పొందవచ్చు. దూర ప్రయాణాలు చేసే వారు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు రెస్ట్‌రూమ్ సదుపాయం లాంటి వాటిని వాడుకోవచ్చు. ప్రభుత్వం దేశంలోని పెట్రోల్ బంకుల్లో బాత్రూమ్ వాడకాన్ని ఉచితంగా అందుబాటు లో ఉంచాలని సూచనలు చేసింది. మీరు అక్కడ పెట్రోల్ నింపినా, నింపకపోయినా, టాయిలెట్ ను ఉపయోగించేందుకు ఎలాంటి షరతులు ఉండకూడదు. అయితే, వాస్తవానికి కొన్ని పెట్రోల్ బంకులు ఈ నియమాన్ని పాటించకపోవడం చూస్తూనే ఉన్నాం. ప్రత్యేకంగా, కొన్నిచోట్ల టాయిలెట్‌లను లాక్ చేసి ఉంచడం, తాళం వేసి ఉంచడం వంటి మనకు చాలా చోట్లనే కనిపిస్తుంది. ఇలాంటి ఓ సంఘటన కూడా ఇటీవల తాజాగా కేరళ రాష్ట్రంలో చోటు చేసుకుంది. అక్కడి ఓ పెట్రోల్ పంపు నిర్వాహకులు దాని ఆవరణ లో టాయిలెట్‌ను సాధారణ ప్రజలకు అందుబాటు లో ఉంచక పోవడంతో, ఒక మహిళ ఈ వ్యవహారాన్ని వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌కి తీసుకెళ్లారు. ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణించిన కమిషన్, పెట్రోల్ పంపు యజమానులకు గుణపాఠం చెప్పేలా చర్యలు తీసుకుంది. ఈ వివరాల గురించి కింది కథనంలో పూర్తిగా తెలుసుకుందాం. కేరళ లో రాష్ట్రం లోని ఎర్నాకుళం ప్రాంతానికి చెందిన జయకుమారి అనే మహిళ మే 8, 2024 న ఆమె తన కారులో ప్రయాణిస్తూ కోజికోడ్ ప్రాంతానికి చేరుకుంది. ప్రయాణంలో ఉన్న సమయంలో ఇంధన నింపుకోవడానికి ఓ స్థానిక పెట్రోల్ బంక్ వద్ద కారు ఆపింది. అయితే ఆ టైం లో అత్యవసరంగా ఆమె బాత్రూమ్ ఉపయోగించాల్సి వచ్చింది. ఆమె పెట్రోల్ బంక్ లోని టాయిలెట్ ను ఉపయోగించాలన్న ఉద్దేశంతో సిబ్బందిని కోరింది. కానీ అక్కడి సిబ్బంది టాయిలెట్‌ను మూసివేసి ఉంచినట్టు తెలిపారు. ఇది చూసిన జయకుమారి, నిబంధనల ప్రకారం టాయిలెట్ ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందని చెప్పింది. అయినప్పటికి వారు ఆమె మాటలు ఏమాత్రం పట్టించుకోకుండా అలాగే తిరిగి ఆమెతో అసభ్యంగా మాట్లాడినట్టు సమాచారం. పెట్రోల్ బంక్ సిబ్బంది ఆమె పట్ల నిర్వహించిన తీరును తెలియజేస్తూ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. అప్పటివరకు తాళం వేసి ఉన్న టాయిలెట్‌ను సిబ్బంది పోలీసులు అక్కడికి చేరుకున్న విచారణ చేసిన తరువాత తాళం తీశారు. జయకుమారి అంతటితో ఆగలేదు. ఆమె ఈ అంశాన్ని వినియోగదారు ల వివాదాల పరిష్కార కమిషన్ దృష్టికి తీసుకెళ్లింది. పతనం తిట్ట వినియోగదారుల కమిషన్ ఈ కేసును సీరియస్‌గా పరిగణించింది. విచారణలో, జయకుమారి చెప్పిన సంగతులన్నీ, పోలీసుల నివేదికలు, సాక్ష్యాల ఆధారంగా కమిషన్ తీర్పును ఇచ్చింది. పెట్రోల్ బంక్ యజమాని ఫాతిమా హన్నా, జయకుమారికి రూ. 1.65 లక్షలు పరిహారంగా చెల్లించాలని కమిషన్ ఉత్తర్వులిచ్చింది. జయకుమారి పోరాటానికి న్యాయమూర్తులు న్యాయం చేశారు. మొత్తం రూ. 1.65 లక్షలు పరిహారంలో రూ. 1.50 లక్షలు ఆమెకు జరిగిన మానసిక ఇబ్బంది, అవమానం కింద పరిహారంగా ఇవ్వాలని, మిగిలిన రూ. 15 వేల రూపాయలు చట్టపరమైన ఖర్చులకోసం చెల్లించాలని తీర్పులో స్పష్టంగా పేర్కొన్నారు. ప్రజలకు ప్రాథమికంగా అందించాల్సిన సేవలను నిరాకరించడం చాలా తప్పు. ఈ తీర్పు కేవలం ఒక సంఘటనకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి పెట్రోల్ బంక్‌కు ఒక గుణపాఠంగా నిలిచేలా మారింది. రెస్ట్ రూమ్ లాంటి అవసరమైన సౌకర్యాన్ని వినియోగదారులకు అందుబాటులో ఉంచకపోతే, దాని మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుందని ఈ తీర్పు తెలుపుతోంది. ఈ ఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత, సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు జయకుమారి ధైర్యాన్ని, కమిషన్ తీర్పును ప్రశంసిస్తూ కామెంట్స్ చేస్తున్నారు.

# పోలీసుల పరిశీలనలో బిఆర్ఎస్ సభ అనుమతి

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సంబంధించి నెల 27వ తేదిన ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించనున్న సభ నిర్వహణకు అనుమతి కోరుతూ సభా నిర్వహకులు గత నెల మార్చ్28 తేదిన వరంగల్ కమిషనరేట్ పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు. అదే రోజు భద్రత ఏర్పాట్లతో పాటు, ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు, సభకు ఎంతమంది హజరవుతారు, ఏఏ ప్రాంతాలను నుండి తరలి వస్తారు, ఎన్ని వాహనాలు వస్తాయి, వాహన పార్కింగ్ స్థలాల ఏర్పాట్లు, సభ జరిగే ప్రాంతం విస్తీర్ణంకు సంబంధించిన వివరాలను సమర్పించాల్సిందిగా నిర్ధిష్టమైన ఫార్మాట్‌ను పోలీస్ అధికారులు బిఆర్ఎస్ నాయకులకు అందజేయడం జరిగింది. కాని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వరంగల్ పోలీస్ శాఖ అడిగిన సమచారాన్ని ఇవ్వకుండా, వరంగల్ సభకు అనుమతి ఇవాల్సిందిగా కోరుతూ బిఆర్ఎస్ నాయకత్వం ఈ నెల 9వ తేదిన హైకోర్టులో దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అ తర్వాత వరంగల్ పోలీస్ శాఖ కోరిన సమాచారాన్ని బిఆర్ఎస్ నాయకులు ఈ నెల 10వ తేది అర్ధరాత్రి 12 గంటలకు (తెల్లవారితే 11వ తారీకు) వరంగల్ కమిషనరేట్ పోలీసులకు అందజేయడం జరిగింది. కావున బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ అనుమతి కొరకు చేసుకున్న దరఖాస్తు ప్రస్తుతం పరిశీలనలో వుంది.

# తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ ప్రెస్ క్లబ్ గా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్





**హన్మకొండ జిల్లా జై భీమ్**

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వీ రమణ చేతుల మీదుగా అవార్డు అందుకున్న క్లబ్ అద్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాల్గొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ (ఎన్ వీ రమణ) చేతుల మీదుగా ఉత్తమ ప్రెస్ క్లబ్ అవార్డు అందుకోవటం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి ఉత్తమ ప్రెస్ క్లబ్ గా ఎన్నికైన ఏకైక క్లబ్ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎంపిక కావటం గౌరవ సభ్యులకు దక్కిన గౌరవమని ఈ సందర్భంగా ఉత్తమ ప్రెస్ క్లబ్ అవార్డు అందుకున్న క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్యలు అన్నారు. ఈ అవార్డు క్రమశిక్షణ కలిగిన కార్యవర్గం నిర్వహిస్తున్న అత్యుత్తమ క్లబ్ నిర్వహణకు దక్కిన గౌరవమని చెప్పారు. అవార్డు తమ బాధ్యతను మరింత పెంచిందని మీడియా అకాడమీ ఛైర్మెన్ కే శ్రీనివాస రెడ్డి, యూనియన్ నేతల సూచనలు, సీనియర్ పాత్రికేయుల సూచనలతో ముందుకు వెళ్తున్నామని ప్రకటించారు. అవార్డుకు ఎంపిక చేసి, జస్టిస్ ఎన్ వీ రమణ చేతుల మీదుగా అందించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం బాధ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



ఏప్రిల్ 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. శనివారం నాడు హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్ 134వ జయంతి సభ వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ,జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి గారు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కమీటీ చైర్మెన్ అంకేశ్వరపు రాంచందర్ రావు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమీటీ సభ్యులు పుట్ట రవి, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, డివిఎంసి సభ్యులు చుంచు రాజేందర్, యంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు, కమీటి వైస్ చైర్మన్ గద్దల సుకుమార్ మాదిగ, యంఎస్పి జిల్లా అధ్యక్షులు, కమిటి వైస్ చైర్మన్ బండారి సురేందర్‌లు మాట్లాడుతూ హనుమకొండ పట్టణ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఉదయం 8:30 గంటలకు పూలమాలాంకరణ నిర్వహించి,అనంతరం అంబేద్కర్ భవన్ లో ఉదయం 9:00 గంటలకు జయంతి సభ నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ప్రజలు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు, ప్రజా స్వామిక వాధులు, అంబేద్కర్ వాధులు, విద్యార్థులు, మేధావులు, మహిళలు, కార్మికులు, కర్షకులు, అధికారులు సకాలంలో హాజరై అంబేద్కర్ 134వ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీలత, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

**ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తున్నట్లు హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్యంతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వారు తెలిపారు. ఈ క్రమంలోనే హనుమకొండ పట్టణాన్ని స్పోర్ట్స్ హబ్ గా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రూ. 41 లక్షలతో జేఎన్ఎస్ స్విమ్మింగ్ పూల్, రూ.68 లక్షలతో జేఎన్ ఎస్ ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియం, రూ. 34 లక్షలతో జిమ్నాస్టిక్ ఇండోర్ స్టేడియం రెనోవేషన్ పనులతో పాటు రూ. కోటితో అథ్లెటిక్స్ వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే హ్యాండ్ బాల్ కోర్ట్ నుంచి వాలీబాల్ కోర్టు వరకు బస్టాండ్ రోడ్ లో అధునాతనమైన షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, హనుమకొండ, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంపై కుడా అధికారులతో పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వరద రాజేశ్వరరావు, హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పవన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రమేష్ రెడ్డి, స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి స్వామి చరణ్, క్రీడా సంఘాల బాధ్యులు, కోచ్ లు, తదితరులు పాల్గొన్నారు.



## పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం

**పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.**
**రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామన్నారు.**
**జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రాజ్యంగ పరిరక్షణలో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాజీపేట మండల పరిధిలోని మడికొండ గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇంచార్జిగా గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావుతో కలిసి పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపూజీ, డాక్టర్ అంబేద్కర్, భారత రాజ్యాంగం చిత్రపటాలను చేతిలో పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రజలకు మహనీయుల గురించి, రాజ్యాంగం గురించి వివరించి వాటి విలువలను తెలియజేసారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యం అన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు,అంబెద్కర్, గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. తుర్కల శాపురంలో గ్రామన్ని దత్తాత తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు.ప్రజలకు ఏ సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకొని రావాలన్నారు. యువకుల కోసం యువ వికాసం పథకం ద్వారా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కల్పిస్తున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం, ఆరు గ్యారెంటీలను ఒక్కొకటి అమలుపరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తుందన్నారు. కానీ బీఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతుందని అన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులను తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధిని చేస్తున్నారని మన గ్రామాలలో కూడా ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా అధికారులతో,మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. మడికొండ డంపింగ్ యార్డ్ మార్చే అంతవరకు మీకు అండగా ఉంటూ నా సహాయ శక్తుల కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే మడికొండ ప్రాంతంలో నీటి సమస్య ఉంది అని నా దృష్టికి ఇచ్చిందే దానికి తగు చర్యలు చేపట్టింది త్వరలోనే నీటి సమస్య తీర్చే విధంగా కృషి చేస్తానని ఆమె ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అందిస్తూ గౌరవ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు దూసుకెళు_న్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రావు నరసింహారెడ్డి, మడికొండ ఇన్చార్జి కందుకూరి పూర్ణచందర్, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్ శ్రీ పైడిపాల రఘు చందర్, రామాలయ చైర్మన్ అర్జున్, కాజీపేట మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కుర్ల మోహన్, వస్కుల నాగరాజు కాంటెస్ట్ కార్పొరేటర్లు బైరి లింగమూర్తి, వస్కుల శంకర్, తో పాటు మండల, డివిజన్, స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ హైవే భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో జాతీయ రహదారి 163జి భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని సంగె%శీ%, పర్వతగిరి, గీసుగొండ, నెక్కొండ మండలాల్లోని గ్రామాల్లో 38.20 కిలో మీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై ఆదనవు సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంహెచ్ఏ ఐ. దివ్య, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణిలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యవేక్షకులు శ్రీకాంత్ జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రను పరిశీలించిన వరంగల్ సిపీ

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

హనుమాన్ జయంతి పర్వదినం వేళ రంగశాయి పేట్ నుండి ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్రకు సంబందించిన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్బంగా యాత్ర సజావుగా కొనసాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సీపీ ట్రాఫిక్ అధికారులకు వివరించారు.



## బాల్యవివాహాల నిర్మూలనకు చర్యలు చేపట్టండి

**అంగన్వాడి కేంద్రాలు దేశంలోనే నంబర్ వన్ గా ఉండేందుకు కృషి చేయాలి**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ఉమ్మడి వరంగల్ జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సిడిపివోలతో సమావేశం లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సిడిపివోలు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కమిషనర్ కాంతి వెస్లీ లతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జిల్లా సంక్షేమ అధికారులు, సీడీపీఓలు, ఇతర అధికారులతో మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో మారుమూల గ్రామమైన రాయినిగూడెంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని అనితా రామచంద్రన్, కాంతి వెస్లీ లతో కలిసి ప్రారంభించిన్నట్లు పేర్కొన్నారు. బాల్య వివాహాలు జరగకుండా చూడడమే అందరి లక్ష్యం కావాలన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు వయసుకు తగినట్లుగా సరైన బరువు, ఎత్తు ఉంటున్నారా లేదా అంగన్వాడి కార్యకర్తలు చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్నటువంటి ఆహారాన్ని ఇష్టంగా తింటున్నారా లేదా అనే విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. బాలమృతాన్ని పిల్లలు ఇష్టంగా తినడం లేదనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. చిన్నారులు ఇష్టంగా తినే ఆహారంపై దృష్టి పెట్టాలన్నారు. చిన్నారులు ఇష్టంగా తినే ఆహారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి సిడిపిఓలు, అంగన్వాడి కార్యకర్తలు, కాయాలతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లల్లో ఎదుగుదల ఉండేలా చూసుకోవాలని, చిన్నారుల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని మళ్లీ వచ్చే ఏడాది కూడా నిర్వహిస్తామని అన్నారు. కొత్తగూడలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించగా ఆ కేంద్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలలో అనేక సదుపాయాలను కల్పిస్తున్నామని, అంగన్వాడీ కేంద్రాల గురించి ప్రజలకు అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో ఏమీ ఉండవనే భావనతో చిన్నారులను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టిక ఆహారంతో పాటు యూనిఫామ్స్, స్కూల్ బుక్స్, ఆట వస్తువులను ఇస్తున్నామని, అయినా డబ్బులు పెట్టి ప్రైవేట్ పాఠశాలలకు చిన్నారులను పంపిస్తున్నారని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో కల్పిస్తున్న సదుపాయాలను గురించి గ్రామస్తులకు అంగన్వాడీ కార్యకర్తలు తెలియజేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను సందర్శించాలని గ్రామస్తులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలను ఆహ్వానించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను సందర్శించినప్పుడే గ్రామస్తులందరికీ అక్కడ సదుపాయాల గురించి తెలుస్తుందన్నారు. అంగన్వాడి కేంద్రాల వద్దకు వచ్చే బాలింతలు, గర్భిణీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకునే విధంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించాలన్నారు . అంగన్వాడి కేంద్రాలలో కచ్చితంగా తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ సదుపాయాలు ఉండాలన్నారు. ఈ మూడు సదుపాయాలు లేని అంగన్వాడి కేంద్రాలను గుర్తించి వీలైనంత త్వరగా వాటిని కల్పించాలని అధికారులకు సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తల పనితీరు బాగుందని అన్నారు. దేశంలోనే మన అంగన్వాడి కేంద్రాలు, చిన్నారులు నెంబర్ వన్ అనే విధంగా పనిచేయాలన్నారు. పేదవాళ్లే అంగన్వాడి కేంద్రాలకు వస్తున్నారని అన్నారు. వాళ్లకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఆటలు పాటల ద్వారా విద్యాబుద్ధులు అందించాలన్నారు. సమ్మర్ హాలిడేస్ విషయమై కూడా చర్చిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వపరంగా అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు సమావేశాన్ని నిర్వహించి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కేంద్రం, రాష్ట్రం నుండి ఏం చేయాలనే దానిపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలోనూ వివాహ వయసు రాని బాలికలకు అక్కడక్కడ వివాహాలు జరుగుతున్నాయ ని, అలాంటి వాటిని పూర్తిగా నిర్మించాలన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిర్దిష్ట ప్రణాళికతో బాల్య వివాహాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలన్నారు. ఏ ఏ ప్రాంతాల్లో ఎక్కువగా జరుగుతున్నాయో దృష్టి సారించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బాల్య వివాహాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా కృషి చేయాలి. పిల్లల్లో వైకల్య సమస్యలు ఉన్నట్లయితే వారిని గుర్తించాలన్నారు. పిల్లల్లో వైకల్య సమస్యలు ఉన్నాయా లేదా తెలుసుకునేందుకు క్లినికలుగా వైద్యుల ద్వారా గుర్తించే విధంగా తోడ్పాటు అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, తదితర అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. సౌకర్యాలు లేని చోట్లా ఆరు నెలల్లో పూర్తి చేయాలన్నారు. 2025-26సంవత్సరానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల గురించి సీడీపీఓలు, జిల్లా సంక్షేమ అధికారులు సమీక్ష చేసి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, వరంగల్ ఉమ్మడి జిల్లా సంక్షేమ అధికారులు, సిడిపిఓలు పాల్గొన్నారు.




# పారిశ్రామికోత్పత్తి ఢమాల్
## ఏడు నెలల కనిష్టానికి పతనం



దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ప్రజల ఆదాయాలు సన్నగిల్లడంతో డిమాండ్ దెబ్బతింటోంది. ఫలితంగా పారిశ్రామికోత్పత్తి పడిపోతోంది. ముఖ్యంగా తయారీ, విద్యుత్, మైనింగ్ రంగాలు పడకేయడంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) వృద్ధి 2.9 శాతానికి పతనమయ్యింది. ఇది ఏడు నెలల కనిష్ట స్థాయి కావడం ఆందోళనకరం. 2024 ఫిబ్రవరి నెలలో ఐఐపి వృద్ధి 5.6 శాతంగా నమోదైంది. శుక్రవారం కేంద్ర గణంకాల శాఖ (ఎన్ఎస్ఒ) విడుదల చేసిన అధికారిక గణంకాల ప్రకారం.. ఇంతక్రితం 2024 ఆగస్టులో ఐఐపీ అత్యల్పంగా సున్నా శాతంగా నమోదయ్యింది. ఆ తర్వాత ఈ ఏడాది ఫిబ్రవరిలోనే అత్యధికంగా పడిపోయింది. ఇందుకు తయారీ, మైనింగ్, విద్యుత్ రంగాల పనితీరు అత్యంత పేలవంగా ఉండటమే ప్రధాన కారణమని ఎన్ఎస్ఓ గణంకాలు స్పష్టం చేస్తోన్నాయి. ఎన్ఎస్ఓ రిపోర్ట్ ప్రకారం.. 2025 ఫిబ్రవరిలో తయారీ రంగం ఉత్పత్తి వృద్ధి ఏకంగా 2.9 శాతానికి మందగించింది. గతేడాది ఇదే నెలలో 4.9 శాతం పెరుగుదల నమోదయ్యింది. ఇదే నెలలో గనుల రంగం ఉత్పత్తి 8.1 శాతంగా చోటు చేసుకోగా.. గడిచిన ఫిబ్రవరిలో ఏకంగా 1.6 శాతానికి క్షీణించింది. విద్యుత్ ఉత్పత్తి 3.6 శాతానికి తగ్గిపోయింది. 2024 ఫిబ్రవరిలో విద్యుత్ రంగం 7.6 శాతం వృద్ధిని కనబర్చింది. 2025 ఫిబ్రవరిలో మిషనరీ, వాహనాలు, ఫ్యాక్టరీ, ముడి సరుకులు తదితర మూలధన వస్తువుల విభాగం వృద్ధి మాత్రం 8.2 శాతానికి పెరిగింది. ఇది ఇంతక్రితం ఏడాది ఇదే నెలలో 1.7 శాతంగా ఉంది. గడిచిన నెలలో కాస్మోటిక్స్, ఆహారం, పానియాలు, ఇంధనం, వస్త్రాలు, పాదరక్షలు తదితర కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్ గూడ్స్ ఉత్పత్తి 2.1 శాతానికి పడిపోయింది. ఇలాంటి సాధారణ అవసరాలకు ఉపయోగించే వస్తువులను కూడా ప్రజలు కొనలేని స్థితికి తగ్గిపోతున్నారని స్పష్టం అవుతోంది. 2024 ఇదే నెలలో కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్స్ ఉత్పత్తి వృద్ధి 3.2 శాతంగా ఉంది. ఇదే నెలలో మౌలిక వసతులు, నిర్మాణ రంగం ఉత్పత్తుల వృద్ధి 8.3 శాతంగా ఉండగా.. 2025 ఫిబ్రవరిలో 6.6 శాతానికి పడిపోయింది. గడిచిన ఫిబ్రవరిలో ముడి చమురు, బొగ్గు, ఇనుము, వ్యవసాయ ఉత్పత్తులు తదితర వాటికి సంబంధించిన ప్రాథమిక వస్తువుల ఉత్పత్తి వృద్ధి 2.8 శాతానికి పడిపోయింది. ఇది అంతకుముందు ఏడాది ఫిబ్రవరిలో 5.9 శాతంగా నమోదయ్యింది. ఇదే సమయంలో కలప, స్టీల్, గ్లాస్, విలువైన లోహాలతో చేసిన తుది వస్తువులకు సంబంధించిన ఇంటర్మీడియట్ గూడ్స్ ఉత్పత్తి వృద్ధి 1.5 శాతానికి పడిపోయింది. ఈ విభాగం 2024 ఇదే నెలలో 8.6 శాతం పెరుగుదలను సాధించింది. స్థూలంగా గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి కాలంలో ఐఐపీ వృద్ధి 4.1 శాతానికి పడిపోయింది. ఇంతక్రితం 2023-24 అదే 11 మాసాల కాలంలో 6 శాతం వృద్ధి చోటు చేసుకుంది. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి గీటురాయిగా భావించే పారిశ్రామికోత్పత్తి సూచీ పడిపోవడం.. మరోవైపు అమెరికా వాణిజ్య యుద్ధం ప్రతికూల పరిణామాలు ఉపాధి, ఆదాయాలను దెబ్బతీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రతన్ టాటా సంపద ఎవరికి చెందుతుంది?

వీటి పంపకాలకు సంబంధించి క్లియర్‌కట్‌గా వీలునామా రాసినట్లు తెలుస్తోంది. వాటిలో సుమారు 3,800 కోట్ల సంపదను.. తాను నెలకొల్పిన రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్‌కు కేటాయించారు. తన సవతి సోదరీమణులైన శిరీన్ జజీభోయ్, దియానా జజీభోయ్ పేరుపై 800 కోట్లు రాసినట్లు తెలుస్తోంది. ఆయా కేటాయింపుల్లో ఫిక్స్ డిపాజిట్లు, ఖరీదైన పెయింటింగ్స్, వాచ్‌లు వంటివి ఉన్నాయి. రతన్ టాటాకు సన్నిహితుడైన.. మోహిన్ ఎం దత్తాకు కూడా 800 కోట్లు రాయడం మరోసారి ఆసక్తిగా మారింది. తన సోదరుడు జిమ్మీ నావల్ టాటాకు.. రతన్ టాటాకు చెందిన జుహూలోని బంగ్లాలో కొంత షేర్, బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను కేటాయించారు. మెహిల్ మిస్త్రీ పేరుపై అలీబాగ్‌లోని బంగ్లా, మూడు పిస్టోళ్లను కేటాయించారు. కుక్కలంటే చాలా ఇష్టంగా ప్రేమించే రతన్ టాటా.. శునకాల సంరక్షణ కోసం కూడా 12 లక్షల ఫండ్ కేటాయించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి 30వేలు చొప్పున వాటికి ఖర్చుచేసేలా నిధులను కేటాయించారు. రతన్ టాటాకు విదేశాల్లో కూడా 40 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఇవి కాకుండా ప్రముఖ కంపెనీల్లో షేర్స్, ఖరీదైన 65 వాచీలు కూడా ఉన్నాయి.






# ఎన్ఈపి యొక్క సమగ్ర విద్య లక్ష్యంకు తోడ్పాటు అందిస్తున్న క్లాస్‌మేట్ ఆల్ రౌండర్

భారతదేశంలోని ప్రముఖ నోట్‌బుక్, స్టేషనరీ బ్రాండ్ అయిన ఐటిసి యొక్క క్లాస్‌మేట్, న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో క్లాస్‌మేట్ ఆల్ రౌండర్ (సిఏఆర్) కార్యక్రమం యొక్క మూడవ ఎడిషన్‌ను ముగించింది. ఈ కార్యక్రమం భారతదేశం అంతటా 60 మంది అసాధారణ విద్యార్థులను ఒకచోట చేర్చింది, వారు రెండు కఠినమైన ముందస్తు రౌండ్ల పరీక్షల తర్వాత జాతీయ ఫైనలిస్టులుగా నిలిచారు. ఈ ఫైనలిస్టులు ప్రతిష్టాత్మకమైన ఆల్ రౌండర్ టైటిళ్ల కోసం పోటీ పడ్డారు. రెండు విభాగాలలో - జూనియర్ కేటగిరీ (6-8 తరగతులు), సీనియర్ కేటగిరీ (9-12 తరగతులు) ప్రాతినిధ్యం వహించిన ఈ ఫైనల్ లో ఎనిమిది మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ప్రతి విద్యార్థికి రూ. లక్ష నగదు బహుమతితో పాటు ప్రతిష్టాత్మకమైన క్లాస్‌మేట్ ఆల్ రౌండర్ 2024 ట్రోఫీని అందజేశారు. 2024 ఎడిషన్‌లో, భారతదేశంలోని ప్రధాన మల్టీ-స్కిల్ ఇంటర్-స్కూల్ ఛాలెంజ్ అయిన సిఏఆర్ , భారతదేశంలోని 14 నగరాల్లోని 700 పాఠశాలల నుండి 2.1 లక్షల మంది విద్యార్థుల భాగస్వామ్యంతో కొనసాగింది. ఫైనల్స్ కు కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ ఎగ్జామినేషన్స్ చైర్‌పర్సన్ డాక్టర్ జోసెఫ్ ఇమ్మాన్యుయేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. న్యాయనిర్ణేతల ప్యానెల్‌లో అపూర్వ చమారియా (గ్లోబల్ హెడ్, వెంచర్ క్యాపిటల్ మరియు స్టార్ట్-అప్ పార్టనర్‌షిప్ ఒ రచయిత) మరియు మనోజ్ మిట్టల్ (ణూాం యునైటెడ్ వ్యవస్థాపకుడు) ఉన్నారు. ఐటిసి లిమిటెడ్, విద్య మరియు స్టేషనరీ ఉత్పత్తుల వ్యాపార విభాగం చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ వికాస్ గుప్తా మాట్లాడుతూ "క్లాస్‌మేట్ ఆల్ రౌండర్ 2024 ఎడిషన్ విజేతలందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. జాతీయ విద్యా విధానం లక్ష్యాలకు అనుగుణంగా వైవిధ్యమైన నైపుణ్యాలను పొందడంలో విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి క్లాస్‌మేట్ కట్టుబడి ఉంది. క్లాస్‌మేట్ యొక్క మార్గదర్శక నినాదం "అభ్యాసాన్ని ఆస్వాదించండి". భారతదేశ విద్యార్థుల అభ్యాస ప్రయాణంలో మేము వారికి నిరంతరం సహచరుడిగా ఉండాలని కోరుకుంటున్నాము" అని అన్నారు. "క్లాస్‌మేట్ ఆల్‌రౌండర్ ప్రోగ్రామ్ సమగ్ర విద్య యొక్క పరివర్తన శక్తిని సూచిస్తుంది," అని జ×ూజజు చైర్‌పర్సన్ డాక్టర్ జోసెఫ్ ఇమ్మాన్యుయేల్ వ్యాఖ్యానించారు.

# మివి నుంచి ఏఐ బడ్స్

కృత్రిమ మేధ (ఏఐ) కొత్త పుంతలు తొక్కుతోంది. రోజువారీ జీవితాన్ని మరింత సులభం చేస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ స్టార్టప్ కంపెనీ 'మివి' అభివృద్ధి చేసిన ఏఐ ఆధారిత వాయిస్ టూల్ సంచలనం సృష్టిస్తోంది. ఈ టూల్ ఆధారంగా కంపెనీ ఇప్పటికే ఏఐ ఇయర్ బడ్స్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఏడాది జూన్‌లో ఈ బడ్స్ మార్కెట్లోకి విడుదల కానున్నాయి. వీటి ధర కూడా అందరికీ అందుబాటులో ఉండేలా రూ.10,000 కంటే తక్కువగానే నిర్ణయించనున్నట్టు కంపెనీ సహ వ్యవస్థాపకులు, సీఎంఓ మిధుల దేవభక్తుని చెప్పారు. ఈ ఏఐ బడ్స్‌ను చెవిలో పెట్టుకుని తోటి మనిషితో మాట్లాడినట్టు మాట్లాడి మన ప్రశ్నలు, సందేహాలు అన్నిటికీ సమాధానాలు రాబట్టుకోవచ్చు. అది కూడా మనకు బాగా సన్నిహితులైన వ్యక్తులతో మాట్లాడుతున్న అనుభూతితో. ఏ వంటకం ఎలా ప్రిపేర్ చేయాలనే విషయం మొదలుకుని, తాజా వార్తల వరకు చక్కటి స్వరంతో అప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం ఈ టూల్ ప్రత్యేకత. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించినంత వరకు ప్రపంచంలో ఇదే తొలి వాయిస్ ఆధారిత ఏఐ ఉత్పత్తి. 'మివి ఏఐ' ద్వారా మేము కేవలం ఒక ఉత్పత్తిని మాత్రమే మార్కెట్లోకి విడుదల చేయడం లేదు. మానవ-ఏఐ సంభాషణ భవిష్యత్‌ను మేము నిర్వచించబోతున్నాం. ఇది అంతర్జాతీయ సృజనాత్మకతను సమూలంగా మార్చివేస్తుంది. ఈ ప్రయాణంలో మివి ఏఐ బడ్స్ తొలి అడుగు మాత్రమే' అని మిధుల అన్నారు. తొలుత ఇంగ్లీషులో మాత్రమే ఈ ఏఐ బడ్స్ లభిస్తాయి. త్వరలో దీన్ని అన్ని భారతీయ భాషలకు విస్తరింప చేస్తారు. ముందు మివి వెబ్‌సైట్ ద్వారా, తర్వాత మిగతా ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఈ బడ్స్ విక్రయిస్తారు. కాగా, హైదరాబాద్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న తమ ప్లాంట్‌లో ఈ ఏడాది జూన్ కల్లా ఉత్పత్తి ప్రారంభమవుతుందని మిధుల చెప్పారు.




# పసిడి రూ.96,000 దాటి..

పసిడి తగ్గినట్టే తగ్గి మళ్లీ కొండెక్కింది. ఈసారి మరింత పైకి ఎగబాకింది. ఢిల్లీ మార్కెట్లో మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం 10 గ్రాముల ధర శుక్రవారం ఒక్కరోజే రూ.6,250 పెరిగి సరికొత్త జీవితకాల రికార్డు స్థాయి రూ.96,450కి చేరింది. దేశీయంగా 10 గ్రాముల బంగారం రూ.96,000 దాటడం ఇదే తొలిసారి. 99.5 శాతం స్వచ్ఛత లోహం సైతం ఇదే స్థాయిలో పెరిగి రూ.96,000గా నమోదైంది. కిలో వెండి సైతం రూ.2,300 పెరుగుదలతో రూ.95,500 ధర పలికింది. అంతర్జాతీయ మార్కెట్లో విలువైన లోహాలకు డిమాండ్ అమాంతం పెరగడం ఇందుకు ప్రధాన కారణం. అమెరికా-చైనా మధ్య సుంకాల యుద్ధం తీవ్రరూపం దాల్చడంతో అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ కొత్త ఆల్‌టైం రికార్డు స్థాయి 3,249 డాలర్లకు ఎగబాకింది. సిల్వర్ మళ్లీ 32 డాలర్లకు చేరువైంది. భారత్ సహా ఇతర దేశాలపై సుంకాల అమలును 90 రోజుల పాటు వాయిదా వేసిన ట్రంప్.. చైనాపై సుంకాలను మాత్రం మరింత పెంచి అమలులోకి తెచ్చారు. దాంతో చైనా కూడా దీటుగా అమెరికాపై సుంకాలు పెంచింది. ఈ రెండు ప్రధాన దేశాల మధ్య సుంకాల యుద్ధం అంతర్జాతీయ ఎగుమతి వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపనుందని, ప్రపంచ ఆర్థిక వృద్ధి మందగించవచ్చన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ కారణంగా డాలర్ మరింత బలహీనపడటం కూడా బులియన్ ర్యాలీకి మరో కారణమైంది. పసిడి ధరల భవిష్యత్ గమనంపై మిశ్రమ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వాణిజ్య యుద్ధాలు, ఆర్థిక అనిశ్చితులు, మాంద్యం, ద్రవ్యోల్బణం మళ్లీ పెరగవచ్చన్న భయాందోళనల నేపథ్యంలో బంగారం మరింత పెరగనుందని యూబీఎస్, గోల్డ్‌మన్ శాక్స్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, సిటీ గ్రూప్, మాక్వెరీ వంటి అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థలు భావిస్తున్నాయి. ఈ ఏడాదిలో ఔన్స్ గోల్డ్ 3,500 డాలర్ల వరకు పెరగవచ్చని అంచనా వేశాయి. అంతర్జాతీయ ఆర్థిక సలహాల సంస్థ డెవేర్ గ్రూప్ 4,500 డాలర్ల వరకు పెరిగే అవకాశాల్లేకపోలేవని అంటోంది. అయితే, దీర్ఘకాలికంగా గోల్డ్ బుల్లిష్‌గానే కన్పిస్తున్నప్పటికీ స్వల్ప, మధ్యకాలికంగా భారీ దిద్దుబాటుకు లోనుకావచ్చన్న అంచనాలూ ఉన్నాయి. వినియోగ డిమాండ్‌తో సంబంధం లేకుండా బంగారం ధర ఈ ఏడాదిలో అతివేగంగా పెరుగుతూ వచ్చిందని పేస్ 360 చీఫ్ గ్లోబల్ స్ట్రాటజిస్ట్ అమిత్ గోయల్ అంటున్నారు. వచ్చే 6-10 నెలల్లో ఔన్స్ గోల్డ్ ధర మళ్లీ 2,400-2,600 డాలర్ల వరకు పడిపోయే అవకాశాలున్నాయని ఆయ న అంచనా వేశారు. పసిడిలో దీర్ఘకాలిక పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి అది మంచి అవకాశమని గోయల్ పేర్కొన్నారు.



# ఐపీఎల్ ఛీ కొట్టింది.. పాకిస్తాన్ హగ్ ఇచ్చింది..



పాకిస్తాన్ సూపర్ లీగ్ 2025 ఏప్రిల్ 11 నుంచి ప్రారంభమైంది. లాహోర్ ఖలందర్స్ తమ తొలి మ్యాచ్‌లో పేలవమైన ఆరంభంతో ఇబ్బందులు ఎదుర్కొంది. మొత్తం జట్టు 19.2 ఓవర్లలో 139 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చింది. తన తొలి పీఎస్ఎల్ మ్యాచ్ ఆడుతున్న వెస్టిండీస్ ఆల్ రౌండర్, మాజీ కెప్టెన్ జాసన్ హోల్డర్ అద్భుత ప్రదర్శనతో లాహోర్ ఖలందర్స్‌కు దిమ్మతిరిగే షాకిచ్చాడు. ఇస్లామాబాద్ యునైటెడ్ తరపున ఆడుతున్న హోల్డర్ నలుగురు ఆటగాళ్లను పెవిలియన్‌కు పంపాడు. ఐపీఎల్‌లో అవకాశం రాకపోవడంతో హోల్డర్ పీఎస్ఎల్ వైపు మొగ్గు చూపాడు. ఇది హోల్డర్ మొదటి సీజన్. జాసన్ హోల్డర్ 2023 సంవత్సరం వరకు ఐపీఎల్‌లో ఆడుతూనే ఉన్నాడు. వెస్టిండీస్ మాజీ కెప్టెన్ జాసన్ హోల్డర్ ఐపీఎల్ 2025 మెగా వేలంలో అమ్ముడుపోలేదు. ఇస్లామాబాద్ యునైటెడ్ ఆల్ రౌండర్ జాసన్ హోల్డర్ లాహోర్ ఖలందర్స్‌తో జరిగిన తన తొలి మ్యాచ్‌లోనే సంచలనం సృష్టించాడు. అతను 4 ఓవర్లలో 26 పరుగులు మాత్రమే ఇచ్చి నలుగురు ఆటగాళ్లను ఔట్ చేశాడు. గ్రూప్ లో అతని మొదటి బాధితుడు మహ్మద్ నయీం. ఆ తరువాత జహందాద్ ఖాన్, డేవిడ్ వీసా, షాహీన్ షా అఫ్రిదిలను తన బాధితులుగా మార్చుకున్నాడు. ఇస్లామాబాద్ యునైటెడ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో లాహోర్ ఖలందర్స్ జట్టు భారీ స్కోరు చేయలేకపోయింది. టాస్ గెలిచిన ఇస్లామాబాద్ యునైటెడ్ ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకుంది. హోల్డర్ నాయకత్వంలోని బౌలింగ్ యూనిట్ దీనిని నిజమని నిరూపించారు. అబ్దుల్లా షఫీక్ 38 బంతుల్లో 66 పరుగుల ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నా.. లాహోర్ 19.2 ఓవర్లలో 139 పరుగులకు ఆలౌటైంది. సికందర్ రజా 23 పరుగులు, డారిల్ మిచెల్ 13 పరుగులు చేశారు. హోల్డర్ 4 వికెట్లు తీయడంతో పాటు, షాదాబ్ ఖాన్ 3, నసీమ్ షా, రిలే మెరెడిత్, ఇమాద్ వసీం తలా ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం ఛేజింగ్ చేసిన ఇస్లామాబాద్ యునైటెడ్ 17.4 ఓవర్లలో కేవలం 2 వికెట్లు పడగొట్టి టార్గెట్ రీచ్ అయింది.

## ధోని నుంచి షాకింగ్ స్టేట్‌మెంట్



ఐపీఎల్ 2025లో భాగంగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ చిత్తుగా ఓడిపోయింది. రుతురాజ్ గాయపడటంతో ధోని మరోసారి సీఎస్‌కే కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. దీంతో.. సీఎస్‌కే వరుస ఓటములకు ఎండ్ కార్డ్ పడుతుందని అంతా భావించినప్పటికీ.. అలా జరగలేదు. తలా కెప్టెన్‌గా వచ్చినా సీఎస్‌కే తలరాత మారలేదంటూ క్రికెట్ అభిమానులు అంటున్నారు. అయితే.. మ్యాచ్ తర్వాత ఓటమికి కారణమైన అంశాల గురించి ధోని మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గత కొన్ని రాత్రులు మా అనుకూలంగా లేవు. అయితే ఇది సవాలుతో కూడుకున్నది.. సవాలును స్వీకరించాలి. ఈ మ్యాచ్‌లో మేం కావాల్సినన్ని పరుగులు చేయలేదు. వికెట్లు కోల్పోయినప్పుడు, ఒత్తిడి ఉంటుంది. పైగా క్వాలిటీ స్పిన్నర్లను ఎదుర్కొంటున్న సమయంలో కష్టంగానే ఉంటుంది. మ్యాచ్‌లో సరైన పార్ట్నర్‌షిప్స్ లభించలేదు. పవర్‌ప్లేలో తక్కువ రన్స్ చేసిన తర్వాత.. కండీషన్స్‌కు తగ్గట్లు ఆడాల్సింది. మాకు మంచి ఓపెనింగ్ జోడీ ఉంది. ప్రాపర్ క్రికెట్ షాట్లు ఆడతారు, కానీ, స్లాగ్ చేయరు లేదా లైన్ దాటి కొట్టడానికి ప్రయత్నించరు. కానీ, అదే సమయంలో స్కోర్‌కార్డ్ చూసి డల్ అవ్వకపోవడం కూడా ముఖ్యమే. మా బ్యాటింగ్ లైనప్‌తో పవర్ ప్లేలో 60 రన్స్ కోసం వెళ్తే.. అది మాకు చాలా కష్టం అవుతుంది. అలా కాకుండా పార్ట్నర్‌షిప్స్ నిర్మిస్తూ.. మిడిల్ ఓవర్స్, చివరి ఓవర్లలో అగ్రెసివ్‌గా ఆడాలి. ఒక వేళ వికెట్లు కోల్పోతూ ఉంటే.. గేమ్‌ను నిలబెట్టేలా ఆడాలి." అంటూ ధోని పేర్కొన్నాడు. మొత్తంగా బ్యాటింగ్ సరిగా చేయకలేకపోవడం తోనే తాము ఈ మ్యాచ్‌లో ఓడిపోయినట్లు ధోని ఒప్పుకున్నాడు. మరి వచ్చే మ్యాచ్‌లో నైనా సీఎస్‌కే తన ఆట తీరును మార్చుకొని విజయాల బాట పడుతుందో లేదో చూడాలి. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి కేవలం 103 పరుగులు మాత్రమే చేసింది. ఈ టార్గెట్‌ను కేకేఆర్ ఊదిపారేసింది. కేవలం 10.1 ఓవర్లలోనే కేవలం 2 వికెట్లు కోల్పోయి 107 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో గెలిచింది.

## ఐపీఎల్ 2025లో పరమ చెత్త రికార్డ్ ఇదే..

ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ వరుస పరాజయాలతో సతమతవుతోంది. రుతురాజ్ గైక్వాడ్ గాయపడిన తర్వాత మళ్ళీ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన ఎంఎస్ ధోని నాయకత్వంలో కూడా చెన్నై జట్టు బాగా రాణించలేకపోయింది. చెపాక్ మైదానంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై 20 ఓవర్లలో 9 వికెట్లకు 103 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇది చెపాక్‌లో చెన్నై జట్టు అత్యల్ప స్కోరుగా మారింది. ఈ సమయంలో చెన్నై బ్యాటర్ రాహుల్ త్రిపాఠి తన పేరు మీద చెత్త రికార్డును నమోదు చేసుకున్నాడు. ఈ సీజన్‌లో అత్యల్ప స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తున్న బ్యాట్స్‌మన్‌గా సిగ్గుపడే రికార్డును తన ఖాతాలో లిఖించుకున్నాడు. ఐపీఎల్ 2025లో ఇప్పటివరకు రాహుల్ త్రిపాఠి బ్యాట్ నిశ్శబ్దంగా మారింది. తుఫాన్ బ్యాటింగ్‌కు పేరుగాంచిన రాహుల్ త్రిపాఠిని ఈ సీజన్ వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ రూ.3.40 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ, అతను ఈ నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయాడు. రాహుల్ ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌లలో 4 ఇన్నింగ్స్‌లలో 11.50 సగటుతో 46 పరుగులు మాత్రమే చేయగలిగాడు. దీంతో త్రిపాఠి ఇప్పుడు ఈ సీజన్‌లో స్ట్రైక్ రేట్ పరంగా చెత్త రికార్డును సృష్టించాడు. ఏప్రిల్ 11న కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో త్రిపాఠి 22 బంతుల్లో 73 స్ట్రైక్ రేట్‌తో 16 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. ఈ సీజన్‌లో ఏ బ్యాట్స్‌మన్‌కైనా ఇదే అత్యంత చెత్త స్ట్రైక్ రేట్. అంతకుముందు, ఈ సీజన్‌లో అత్యల్ప స్ట్రైక్ రేట్ రికార్డు సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్ నితీష్ రెడ్డి పేరిట ఉండేది. హైదరాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నితీష్ కేవలం 91 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లీ నిలిచాడు. చెన్నైలో సీఎస్‌కేతో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ 103 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ముంబైకి చెందిన తుఫాన్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ నాల్గవ స్థానంలో నిలిచాడు. ముంబైలో బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో సూర్య కేవలం 108 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు.



## తిప్పేసిన నరైన్, వరుణ్

అత్యధిక టైటిళ్లు నెగ్గిన చెన్నై సూపర్‌కింగ్స్‌కు ఈ సీజన్ ఐపిఎల్‌లో కలిసి రావడం లేదు. నూతన సారథిగా పగ్గాలు అందుకున్న మహేంద్ర సింగ్ ధోనీ కూడా చెన్నైను గాడిలో పెట్టలేకపోయాడు. చెపాక్ స్టేడియంలో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో చెన్నై జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. చెన్నై నిర్దేశించిన 104పరుగుల లక్ష్యాన్ని కోల్‌కతా జట్టు 10.1ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. డికాక్(23), నరైన్(44)కి తోడు రహానే(20), రింకు(15) మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. అంతకుముందు కోల్‌కతా స్పిన్నర్లు నరైన్(3/13), వరుణ్ చక్రవర్తి(2/22), మొయిన్ అలీ(1/20) కట్టడిగా బౌలింగ్ చేశారు. దీంతో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నైను కేవలం 103పరుగులకే పరిమితం చేశారు. చెన్నై ఓపెనర్లు డెవాన్ కాన్వే(12), రచిన్ రవీంద్ర(4)లు విఫలమయ్యారు. మోయిన్ అలీ బౌలింగ్‌లో డెవాన్ కాన్వే స్వీప్ షాట్ ఆడబోయి ఎల్బీగా వెనుదిరిగడంతో మొదలు చెన్నై వికెట్ల పతనం మొదలైంది. హర్షిత్ రానా వేసిన షార్ట్ పిచ్ బంతికి రచిన్ రవీంద్ర(0) బోల్తా పడ్డాడు. 16 పరుగులకే 2 కీలక వికెట్లు పడిన దశలో విజరు శంకర్ (29), రాహుల్ త్రిపాఠి(16)లు ధాటిగా ఆడారు. దీంతో పవర్‌ప్లే 6ఓవర్లు ముగిసేసరికి చెన్నై 2వికెట్ల నష్టానికి 31 పరుగులు చేసింది. ఆ తర్వాత సునీల్ నరైన్ మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. శంకర్, దీపక్ హుడా(0)లను వరుణ్ చక్రవర్తి ఔట్ చేయగా.. అశ్విన్(1)ను హర్షిత్ రానా పెవిలియన్ పంపాడు. జడేజా(0), ఎంఎస్ ధోనీ(1)ని ఎల్బీగా ఔట్ చేసి సీఎస్కే భారీ స్కోర్ ఆశలపై నీళ్లు చల్లాడు నరైన్. ప్రధాన ఆటగాళ్లంతా డగౌట్ చేరడంతో శివం దూబే(31 నాటౌట్)కు సహరించేవాళ్లు కరువయ్యారు. వైభవ్ అరోరా బౌలింగ్‌లో నూర్ అహ్మద్(1) కొట్టిన బంతిని వెంకటేశ్ అయ్యర్ డైవ్ చేస్తూ సూపర్ క్యాచ్ అందుకున్నాడు. దీంతో చెన్నై 79 పరుగుల వద్ద 9వ వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత దూబే 19వ ఓవర్లో బౌండరీతో కొట్టాడు. 20వ ఓవర్లో ఫైన్ లెగ్ దిశగా ఫోర్.. ఆఖరి బంతికి బౌండరీ కొట్టి స్కోర్ 100 దాటించాడు. డెత్ ఓవర్లలో మూడు బౌండరీలతో 100 దాటించి.. జట్టుకు గౌరవ ప్రదమైన స్కోర్ అందించాడు. ఈ ఎడిషన్‌లో ఇదే అత్యల్ప స్కోర్ కావడం విశేషం. ఛేదనలో విఫలమయ్యే చెన్నై బ్యాటర్లు ఈసారి తొలిగా బ్యాటింగ్ అవకాశం దక్కినా ప్రత్యర్థి జట్టుకు భారీ లక్ష్యాన్ని నిర్దేశించడంలో విఫలమయ్యారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ నరైన్‌కు లభించింది.



## ఐపీఎల్ 2025 మధ్యలో ఐసీసీ కీలక మార్పులు..

ప్రస్తుతం భారత్‌లో ఐపీఎల్ 18వ సీజన్ ఉత్కంఠగా సాగుతోంది. ఇందులో భారతదేశంతో పాటు, ప్రపంచం నలుమూలల నుంచి ఆటగాళ్ళు కూడా పాల్గొంటున్నారు. ఈ క్రమంలో క్రికెట్ అభిమానులకు ఓ కీలక వార్త అందింది. వాస్తవానికి, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అంటే ఐసీసీ వన్డే ఫార్మాట్‌లో రెండు కొత్త బంతులను ఉపయోగించాలనే నియమాన్ని మార్చాలని పరిశీలిస్తోంది. ఈ నియమాన్ని మార్చడం వలన బౌలర్లు రివర్స్ స్వింగ్ పొందడానికి సహాయపడుతుంది. దీనితో పాటు, అండర్ - 19 క్రికెట్ ప్రపంచ కప్‌ను టీ20 ఫార్మాట్‌లో నిర్వహించడం కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. క్రిక్‌బజ్‌లోని నివేదిక ప్రకారం, వన్డేలలో రెండవ కొత్త బంతిని దశలవారీగా అమలు చేయాలని ఐసీసీ క్రికెట్ కమిటీ సిఫార్సుగా పరిగణిస్తున్నారు. బౌలింగ్ జట్టు రెండు కొత్త బంతులతో ప్రారంభించవచ్చు అని తెలుస్తోంది. కానీ, 25 ఓవర్ల తర్వాత వాటిలో ఒకదాన్ని మాత్రమే ఉపయోగించగలదు. ఆ రెండింటిలో తనము ఇష్టమైన బంతిని ఎంచుకునే హక్కు బౌలింగ్ టీంకు ఉంటుంది. వన్డేల్లో రెండు బంతులను ఉపయోగించాలనే నియమాన్ని క్రికెట్ ప్రపంచంలోని చాలా మంది దిగ్గజాలు విమర్శించారు. ఇందులో సచిన్ టెండూల్కర్ పేరు కూడా ఉంది. సౌరవ్ గంగూలీ నేతృత్వంలోని క్రికెట్ కమిటీ తన రిపోర్ట్‌ను పూర్తి చేసింది. అంతకుముందు, తెల్లటి బంతి తరచుగా 35వ ఓవర్ నాటికి దెబ్బతింటుంది లేదా రంగు మారేది. దీనివల్ల ఇన్నింగ్స్ మధ్యలో అంపైర్లు దానిని మార్చవలసి వచ్చేది. ప్రతిపాదిత కొత్త నిబంధన ప్రకారం, 50 ఓవర్లు బౌల్ చేసే వరకు ఉపయోగించే బంతి గరిష్టంగా 37-38 ఓవర్ల పాతదిగా ఉంటుంది. ప్రస్తుతం ఈ కొత్త నిబంధనతో వికెట్ రెండు చివరల నుంచి ఒకేసారి రెండు బంతులు వేస్తుంటారు. అంటే ప్రతి బంతి 25 ఓవర్ల వరకు ఉంటుంది. జింబాబ్వేలో జరుగుతున్న ఐసీసీ సమావేశాలలో ఈ సిఫార్సుపై చర్చించే అవకాశం ఉంది.





## అణు ఒప్పందంపై అమెరికాతో చర్చలు జరపనున్న ఇరాన్

అణు ఒప్పందానికి సంబంధించి తమతో చర్చిచడానికి అమెరికాకు ఓ మంచి అవకాశాన్ని ఇస్తున్నట్లు ఇరాన్ శుక్రవారం వెల్లడించింది. అణు ఒప్పందానికి సంబంధించి ఇరాన్, అమెరికా ఇరుదేశాలు శనివారం (ఏప్రిల్ 12) ఒమెన్ రాజధాని మస్కట్‌లో చర్చలు జరపనున్నాయి. ఇరాన్‌తో తన పరిపాలనా అధికారులు చర్చలు జరపనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 7వ తేదీన ఓ ప్రకటన విడుదల చేశారు. ట్రంప్ ప్రకటన మేరకు ఇరాన్ కూడా అమెరికాతో చర్చించడానికి సిద్ధమైంది. కాగా, మేము అమెరికాతో దౌత్య సంబంధాలపై చర్చించడానికి పూర్తి చిత్తశుద్ధితోనూ, మరింత అప్రమత్తతో కూడిన ఓ మంచి అవకాశాన్ని అమెరికాకు ఇస్తున్నాము. మేము తీసుకున్న ఈ నిర్ణయాన్ని అమెరికా అభినందించాలి. అమెరికా తన శత్రుత్వ వైఖరిని పక్కనపెడితే ఏ ఒప్పందమైన సాధ్యం' అని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఖై ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. రేపు జరగబోయే ఇరు దేశాల నేతల చర్చల్లో చమురు, అణు ఒప్పందాల లక్ష్యంగానే జరగనున్నాయి.








# వీరమల్లు వస్తున్నాడు !

చెప్పిన డేటుకి వస్తుందా రాదా అనే ప్రశ్నతో సతమతమవుతున్న పవన్ కళ్యాణ్ అభిమానులకు ఊరట కలిగిస్తూ హరిహర వీరమల్లు మే 9 విడుదలవుతుందని నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించడంతో ఒక్కసారిగా ఫ్యాన్స్ రిలీఫ్ ఫీలవుతున్నారు. పోస్ట్ ప్రొడక్షన్, విఎఫ్ఎక్స్, డబ్బింగ్ వేగంగా జరుగుతున్నాయని, ఎలాంటి ఆలస్యం ఉండదని మెగా సూర్య ప్రొడక్షన్స్ చెప్పడం చూస్తే నమ్మేలానే ఉంది. అయితే చేతిలో ఉన్న ఇరవై ఎనిమిది రోజులు నిర్మాత ఏఎం రత్నం బృందం కాళ్లకు చక్రాలు కట్టుకుని పరిగెత్తాల్సిందే. ఎందుకంటే ఇంకా సరైన స్థాయిలో ప్రమోషన్లు జరగడం లేదు. పబ్లిసిటీ గేరు అర్జెంట్ గా మార్చేయాలి.ఇది మొదటి భాగమే కనక బ్లాక్ బస్టర్ కావడం చాలా కీలకం. అప్పుడే సీక్వెల్ కి హైప్ వస్తుంది. మూడేళ్ళకు పైగా నిర్మాణంలో ఉన్న ఈ విజువల్ గ్రాండియర్ కు ముందు దర్శకుడు క్రిష్ పనిచేయగా ఆ తర్వాత ఆ బాధ్యతని జ్యోతికృష్ణ తీసుకున్నాడు. ఇద్దరికీ క్రెడిట్స్ ఇవ్వబోతున్నారు కాబట్టి ఇబ్బంది లేదు. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చిన హరిహర వీరమల్లులో నిధి అగర్వాల్ హీరోయిన్ కాగా ఔరంజేబుగా బాబీ డియోల్ ఒక ముఖ్య భూమిక పోషించాడు. సత్యరాజ్, సునీల్, సుబ్బరాజ్ తదితరులతో పెద్ద క్యాస్టింగే ఉంది. ఇప్పుడు అందరి కళ్ళు ట్రైలర్ మీదకు వెళ్తున్నాయి. నార్త్ బాలీవుడ్ సర్కిల్స్ లో వసూళ్లు రావాలంటే ఆ బరువంతా ట్రైలర్ మీదే ఉంటుంది. ఛావా ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవడం వల్లే ఓపెనింగ్స్ అదిరిపోయాయి. ఎన్నికల తర్వాత పవన్ కళ్యాణ్ ఇమేజ్ ఇతర రాష్ట్రాల్లోనూ పెరిగింది. సహజంగానే ప్రేక్షకులకు వీరమల్లు మీదకు దృష్టి వెళ్తుంది.

## ఆర్ఆర్ఆర్ విజువల్‌తో ? 'ఆస్కార్' కొత్త అవార్డు




సినీరంగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే అకాడమీ అవార్డుల వేదిక ఆస్కార్ కొత్తగా స్టంట్ డిజైన్ విభాగాన్ని చేర్చుతున్నట్లు ప్రకటించింది. 2028 నుంచి ఈ విభాగంలో ఆస్కార్ పురస్కారాలు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. 2027లో విడుదలయ్యే సినిమాలు ఈ విభాగంలో పోటీపడొచ్చునని తెలిపింది. ఈ మేరకు అకాడమీ గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా పోస్ట్‌చేసింది. 'సినిమాలో స్టంట్స్ అనేవి కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఇప్పుడవి ఆస్కార్‌లోనూ భాగమయ్యాయి. స్టండ్ డిజైన్ విభాగంలో పురస్కారాలు ఇవ్వనున్నాం. 2028లో జరగబోయే 100వ ఆస్కార్ వేడుకలో వీటిని ప్రధానం చేయనున్నాం' అంటూ ప్రకటించింది. ఈ మేరకు స్టంట్ డిజైన్ ఆస్కార్ అంటూ ఓ పోస్టర్ విడుదల చేసింది. ఇందులో ఆర్ఆర్ఆర్ మూవీలోని ఫొటోను ఉపయోగించింది. ఇది చూసిన ఆ సినిమా దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి సంతోషాన్ని వ్యక్తంచేశారు. '2027లో రిలీజయ్యే చిత్రాలకు స్టంట్ డిజైన్ కేటగిరీలో ఆస్కార్ ఇస్తారని ప్రకటించినందుకు డేవిడ్ లెయిచ్, క్రిస్ ఓ హర, అకాడమీ సిఇఒ బిల్ క్రామర్, అధ్యక్షుడు జానెట్ యాంగ్, స్టంట్ నిపుణులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆస్కార్ విడుదల చేసిన విజువల్ చూసి చాలా థ్రిల్లయ్యాను' అంటూ ట్వీట్‌చేశారు.

## సూర్య సినిమాలో 'అనఘా రవి'కి ఛాన్స్

కోలీవుడ్ నటుడు సూర్య కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'రెట్రో' మే ఒకటో తేదీన విడుదల కానుంది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పూజాహెగ్డే కథానాయిక. ఆ తర్వాత 45వ చిత్రంలో సూర్యకు జోడీగా త్రిషను ఎంపిక చేశారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్సార్ ప్రకాష్‌రాజ్, ఎస్సార్ ప్రభు నిర్మిస్తున్నారు. సాత్విక, యోగిబాబు, నట్టి ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సాయి అభయంకర్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమాలో అనఘారవిని ఎంపిక చేశారు. ఆమె ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఆమె మలయాళంలో నటించిన అళపుళ జింఖానా చిత్రం గురువారమే విడుదలయ్యింది. ఈమె సూర్య చిత్రం ద్వారా కోలీవుడ్ ప్రేక్షకులను పలకరించబోతున్నారు. మమ్ముట్టి, జ్యోతిక కలిసి నటించిన 'కాతల్' సినిమాలో అనఘారవి వారికి కూతురిగా నటించింది. ఇందులో ఆమె నటనకు భారీగా ప్రశంసలు వచ్చాయి.





# త్రిషకు కోపం తెప్పించిన సోషల్ మీడియా

రెండు దశాబ్దాల కెరీర్ అయిపోయినా ఇంకా హీరోయిన్ గా చెలామణి అవుతున్న అతికొద్ది మందిలో త్రిష స్థానం మొదటిదని చెప్పాలి. సీనియర్ స్టార్లు ఇప్పటికీ తననే బెస్ట్ ఛాయస్ గా ఫీలవుతున్నారు. ముఖ్యంగా పొన్నియిన్ సెల్వన్, బీస్ట్ వచ్చాక త్రిష ఒక బెస్ట్ ఆప్షన్ గా మారిపోయింది. అయితే ఈ మధ్యకాలంలో ఈ అమ్మడి పాత్రలు అంతగా వర్కౌట్ కావడం లేదు. అజిత్ విడాముయార్చితో పాటు రీసెంట్ గుడ్ బ్యాడ్ అగ్లీలోనూ తన క్యారెక్టర్ల మీద కామెంట్స్ వచ్చాయి. పెద్దగా ప్రాధాన్యం లేకుండా హీరో భార్యగా నటించడం ఏమిటంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ఇతర సున్నితమైన వ్యక్తిగత విషయాల మీద బురద జల్లారు.దీంతో కోపం వచ్చిన త్రిష ఇన్స్ టా స్టేటస్ లో సందేశం పెట్టింది. "విషపూరితమైన మనసు ఉన్నవాళ్లకు అసలు నిద్ర ఎలా పడుతుందో అర్థం కావడం లేదు. వీళ్ళ జీవితం ఎలా గడుస్తుందో తెలియట్లేదు. సోషల్ మీడియాలో కూర్చుని ఇతరుల గురించి అర్థం పర్థం లేని స్టఫ్ ని పంచుకుంటే మీకు రోజు గడుస్తుందా. ఇలాంటి పిరికివాళ్ళు చుట్టూ ఉన్నందుకు జాలేస్తుంది. మీకు దేవుడి దీవెనలు సదా ఉండు గాక". చూశారుగా త్రిషకు గట్టిగానే ఆగ్రహం కలిగింది. నిజానికి ఇవన్నీ ఆన్ లైన్లో మాములు వ్యవహారాలే అయినా కొందరు హద్దుమీరి వివాదాలు చేసేందుకు ప్రయత్నించడంతో త్రిష తీవ్రంగా స్పందించింది. దీని సంగతలా ఉంచితే 2025 త్రిషకు దివ్యంగా ఉంది. మూడు నెలలు గడవడం ఆలస్యం రెండు సినిమాలు రిలీజయ్యాయి.


## ఎండల్లో షూటింగులు బిజీ బిజీ

ఈ ఎండల్లో మన తెలుగు హీరోలు షూటింగుల్లో బిజీగా గడుపుతున్నారు. ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' చిత్రం అజీజ్‌నగర్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. 'అఖండ 2' కోసం ఆర్ఎఫ్‌సీలో వేసిన సెట్‌లో షూటింగ్ చేస్తున్నారు భాను భోగవరపు సినిమా కోసం జాన్‌వాడలో షూటింగ్‌తో రవితేజ బిజీగా ఉన్నారు. సాయి ధరమ్ తేజ్ హీరోగా నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా షూటింగ్ తుక్కుగూడలో జరుగుతోంది. అలాగే తేజ సజ్జ హీరోగా రూపొందుతున్న 'మిరారు' మూవీ రామోజీ ఫిలిం సిటీలో షూటింగ్ జరుపుకుంటోంది. సిద్దు జొన్నలగడ్డ హీరోగా 'తెలుసు కదా' షూటింగ్ బాచుపల్లిలో జరుగుతోంది. నీరజా కోన ఈ చిత్రంతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. అఖిల్ హీరోగా మురళీ కిషోర్ తెరకెక్కిస్తున్న రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్ శంకరపల్లిలో జరుగుతోంది. ఇలా పలు చిత్రాలు వివిధ ప్రాంతాలలో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నాయి.



## మరో హిట్ అందుకున్నాడా?

ప్రదీప్ మాచిరాజు నటించిన తాజా సినిమా అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఈ సినిమా ఏప్రిల్ 11, 2025న విడుదలైంది. ఇది ఒక రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్. ఈ మూవీని నితిన్ భరత్ దర్శకత్వంలో రూపొందింది. ఈ సినిమాలో దీపికా పిళ్లై హీరోయిన్‌గా నటించింది. సినిమా గురించి ప్రాథమిక సమీక్షలు, సోషల్ మీడియా స్పందనల ఆధారంగా ఇది ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునే క్లీన్ ఎంటర్‌టైనర్‌గా ఉందని తెలుస్తోంది. ప్రదీప్ యాంకర్‌గా తన ఎనర్జీ, నటనను తెరపైనా చూపించాడని, కామెడీ టైమింగ్ బాగుందని కొందరు అభిప్రాయపడ్డారు. వెన్నెల కిషోర్, సత్య వంటి నటులు సినిమాకు అదనపు హైలైట్‌గా నిలిచారు. కథలో పెద్దగా కొత్తదనం లేకపోయినా, లైట్‌హార్టెడ్ ఫీల్‌తో ఒకసారి చూడదగిన చిత్రంగా ఉందని సమీక్షలు సూచిస్తున్నాయి. అయితే విమర్శకుల నుండి వచ్చే సమీక్షలు, బాక్సాఫీస్ పనితీరు ఆధారంగా మరింత స్పష్టత వస్తుంది. ముఖ్యంగా కామెడీ సన్నివేశాల్లో ప్రదీప్ బాగా కనిపించాడని చాలా మంది అభిప్రాయపడ్డారు. వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను వంటి నటులు సినిమాకు మరింత ఎంటర్‌టైన్‌మెంట్‌ను యాడ్ చేసినట్లు తెలుస్తోంది. కథలో పెద్దగా కొత్తదనం లేదని కొందరి వాదన. కానీ హాస్యం, రొమాన్స్‌తో కలిసి కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకోవచ్చు ఈ సినిమా. కథ గురించి చెప్పాలంటే.. ఒక సివిల్ ఇంజనీర్ (ప్రదీప్) గ్రామంలోకి పని నిమిత్తం వస్తాడు. అక్కడి అమ్మాయి (దీపికా)తో ప్రేమలో పడతాడు. ఆ తర్వాత కథ ఎలాంటి మలుపులు తీసుకుందనేది సినిమా ఆధారం. రధన్ సంగీతం, గ్రామీణ నేపథ్యం సినిమాకు అదనపు ఆకర్షణ. అయితే కొంతమంది సినిమా రొటీన్ కథనంతో సాగుతుందని, ఊహించిన మలుపులు ఉన్నాయని అన్నారు. మరీ ఈ సినిమా హిట్టో.. ఫట్టో తెలియాలంటే ఈరోజు ఆగాల్సిందే.




HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NUMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM